నిర్భయవార్త తెలుగు దినపత్రిక
NIRBHAYA VARTHA
Digital Editions
www.nirbhayavaartha.in
https://nirbhayavaartha.in

# నిర్భయవార్త
తెలుగు దినపత్రిక
NIRBHAYA VARTHA TELUGU DAILY

సంపుటి :13 సంచిక :78 రంగారెడ్డి | బుధవారం 15 జూలై 2026 | ఎడిటర్ : బవనారి రవికుమార్ | 15-07-2026 Wednesday | పేజీలు : 8 | వెల : రూ॥ 1-00

Circulated To: Hyderabad-Rangareddy-Nizamabad-Warangal-Mulugu-Yadadri-Nalgonda-Karimnagar-Khammam-Medak-Sangareddy- Siddipet-Medchal-Jagityal-Vemulawada







## వరంగల్, ఆదిలాబాద్ ఎయిర్‌పోర్ట్‌లపై బిగ్ అప్‌డేట్



**నిర్భయవార్త ప్రతినిధి : హైదరాబాద్:**
తెలంగాణ రాష్ట్రంలో విమానయాన రంగాన్ని బలోపేతం చేసేందుకు, ప్రాంతీయ కనెక్టివిటీని పెంపొందించేందుకు ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. ఢిల్లీ పర్యటనలో ఉన్న ఆయన మంగళవారం మీడియా ప్రతినిధులతో మాట్లాడారు. తెలంగాణ ప్రగతికి ఊతమిచ్చేలా వరంగల్, ఆదిలాబాద్ విమానాశ్రయాల అభివృద్ధిపై కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి రామ్మోహన్ నాయుడుతో ఫలప్రదమైన చర్చలు జరిపినట్లు ఆయన వెల్లడించారు. వరంగల్, ఆదిలాబాద్ విమానాశ్రయాల నిర్మాణ పనులను వేగవంతం చేసి, 2028 జూన్ 2 (తెలంగాణ జవనోత్సవం/రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం) నాటికి పూర్తి చేయాలని, అదే రోజున వీటిని ప్రారంభించాలని స్పష్టమైన లక్ష్యంతో పనిచేస్తున్నట్లు సీఎం ప్రకటించారు.

**దేశ జీడీపీలో తెలంగాణ కీలక పాత్ర..**
దేశ మొత్తం జనాభాలో తెలంగాణ జనాభా కేవలం 2.50 శాతమే అయినప్పటికీ.. దేశ జీడీపీలో రాష్ట్రం ఏకంగా 5 శాతం వాటాను కలిగి ఉంటూ దేశ ఆర్థిక వ్యవస్థలో కీలక పాత్ర పోషిస్తోందని సీఎం రేవంత్ రెడ్డి గుర్తుచేశారు. రాష్ట్రం మరింత వేగంగా అభివృద్ధి చెందాలంటే అంతర్జాతీయ స్థాయి ప్రమాణాలతో కూడిన విమానాశ్రయాల అవసరం ఎంతైనా ఉందన్నారు. వరంగల్ విమానాశ్రయ నిర్మాణ శైలి, ఆకృతిలో కాకతీయ సంస్కృతి, సాంప్రదాయాలకు **(మిగతా 3లో..)**

## నీటి లభ్యతకు అనుగుణంగా పంటలు ఎంపిక చేసుకోవాలి..

### రైతులకు మంత్రి తుమ్మల సూచన



**నిర్భయవార్త ప్రతినిధి : హైదరాబాద్ :**
ఎల్‌నినో ప్రభావంపై తెలంగాణలోని రైతులకు రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు కీలక సూచనలు చేశారు. మంగళవారం హైదరాబాద్‌లో రైతు నేస్తం కార్యక్రమంలో రైతులతో ఆయన నేరుగా మాట్లాడారు. తెలంగాణలో 30 నుంచి 35 శాతం తక్కువ వర్షపాతం నమోదయిందని భారత వాతావరణ విభాగం వెల్లడించిందని తెలిపారు. వచ్చే మూడు నెలలూ వర్షాభావ పరిస్థితులే ఉండవచ్చని అన్నారు. కృష్ణా, గోదావరి జలాల లభ్యత కూడా తగ్గే అవకాశం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. నీటి లభ్యతకు అనుగుణంగా పంటల ఎంపిక చేసుకోవాలని ఈ సందర్భంగా రైతులకు ఆయన సూచించారు.వరి, చెరకు వంటి అధిక నీటి పంటలకు బదులు ప్రత్యామ్నాయ పంటలు సాగు చేయాలని వారికి వివరించారు. జొన్న, సజ్జ, కొర్ర, పెసర, మినుము, కంది సాగుపై దృష్టి పెట్టాలని రైతులకు మంత్రి తుమ్మల వివరించారు. తక్కువ కాలంలో పండే, తక్కువ నీరు అవసరమయ్యే వంగడాలు ఎంచుకోవాలని రైతులకు స్పష్టం చేశారు. వ్యవసాయ, నీటి పారుదల, భూగర్భ జలాలు – భారత వాతావరణ విభాగం సమన్వయంతో రైతులకు ఎప్పటికప్పుడు సూచనలు చేస్తామని చెప్పారు. జిల్లాల వారీగా భూగర్భ జలాల పరిస్థితిని నిరంతరం పరిశీలించాలని ఈ సందర్భంగా అధికారులను మంత్రి ఆదేశించారు. చిరు ధాన్యాల సాగు పెంచాలని హైదరాబాద్‌లోని ది ఇండియన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ మిల్లెట్ రీసెర్చ్ సూచించిందని గుర్తు చేశారు. శాస్త్రీయ వ్యవసాయ పద్ధతులతో వర్షాభావాన్ని ఎదుర్కోవాలని నిపుణులు సూచనలు చేశారని పేర్కొన్నారు. నీటిని పొదుపుగా వినియోగిస్తూ ప్రత్యామ్నాయ పంటలపై దృష్టిసారించాలని రైతులకు మంత్రి తుమ్మల నాగేశ్వరరావు విజ్ఞప్తి చేశారు.

## తెలంగాణలో సర్ గడువును పొడిగించండి..

### ఈసీకి మంత్రి పొన్నం ప్రభాకర్ విజ్ఞప్తి



**నిర్భయవార్త ప్రతినిధి : హైదరాబాద్ :**
తెలంగాణలో ప్రత్యేక సమగ్ర సవరణ గడువును పొడిగించాలంటూ ఈసీకి మంత్రి పొన్నం ప్రభాకర్ విజ్ఞప్తి చేశారు. మంగళవారం మంత్రి పొన్నం నేతృత్వంలో రాష్ట్ర ఎన్నికల ప్రధానాధికారి సుదర్శన్ రెడ్డిని కాంగ్రెస్ ప్రతినిధుల బృందం కలిసింది. ఈ సందర్భంగా తెలంగాణలో సర్ గడువు పొడిగించాలని కాంగ్రెస్ నేతలు అభ్యర్థించారు. ఓటరు నమోదు ప్రక్రియకు మరింత సమయం ఇవ్వాలన్నారు. అనంతరం పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ.. హైదరాబాద్‌లో ఓటరు సవరణ ప్రక్రియ నత్తనడకన సాగుతోందన్నారు. హైదరాబాద్‌లో కేవలం 21% ఓటరు సవరణే పూర్తయిందని చెప్పారు. ఇంకా 10 రోజుల గడువు మాత్రమే ఉందన్నారు. అది సరిపోదని.. సర్ గడువును పొడిగించాలని కోరారు. హైదరాబాద్‌లో 4,500 పోలింగ్ స్టేషన్లలో ప్రక్రియ నత్తనడకన సాగుతోందని మంత్రి వెల్లడించారు. బూత్ స్థాయి అధికారులు ఇళ్లకు రావడం లేదని ఫిర్యాదులు వస్తున్నాయని తెలిపారు. ఎన్యూమరేషన్ ఫారాలు సరిగా ఇవ్వడం లేదని ప్రజల నుంచి ఫిర్యాదులు వస్తున్నాయన్నారు. అర్హత కలిగిన ఒక్క ఓటు కూడా తొలగిపోకూడదని చెప్పుకొచ్చారు. ప్రజాస్వామ్య పరిరక్షణకు పార్టీ క్యాడర్ చురుకుగా పనిచేయాలని సూచించారు. ఓటు లేకపోతే ప్రభుత్వ పథకాలు రావనే ప్రచారం కూడా జరుగుతోందని మంత్రి పొన్నం ప్రభాకర్ పేర్కొన్నారు.

## ఇక అమ్మాయిల పెళ్లి వయసు 21 ఏళ్లు?

### చట్ట సవరణకు సిద్ధమవుతున్న కేంద్ర ప్రభుత్వం



**ఢిల్లీ: నిర్భయవార్త ప్రతినిధి :**
మారుతున్న సామాజిక పరిస్థితులు, మహిళల విద్య, ఉపాధి అవకాశాలను పరిగణలోకి తీసుకుని కేంద్ర ప్రభుత్వం మరో కీలక నిర్ణయం తీసుకునేందుకు సిద్ధమవుతోంది. దేశంలోని అమ్మాయిల కనీస వివాహ వయసును 18 ఏళ్ల నుంచి 21 ఏళ్లకు పెంచే దిశగా ఆలోచన చేస్తున్నది. తాజా సర్వేల గణాంకాలు, రాబోయే జనగణన లెక్కల ఆధారంగా కేంద్రం మార్పులు చేసేందుకు కసరత్తు చేస్తోంది. అయితే, శాంపిల్ రిజిస్ట్రేషన్ సర్వే, నేషనల్ ఫ్యామిలీ హెల్త్ సర్వే వెల్లడించిన తాజా నివేదికల ప్రకారం.. దేశంలో అమ్మాయిల సగటు పెళ్లి వయసు గడిచిన కొన్నేళ్లలో గణనీయంగా పెరిగింది. గతంలో ఉన్న సగటు వివాహ వయసు 19.3 ఏళ్ల నుంచి ప్రస్తుతం 23.1 ఏళ్లకు పెరిగినట్లుగా సర్వేలు స్పష్టం చేస్తున్నాయి. ఇక పట్టణ ప్రాంతాల్లో అమ్మాయిల సగటు వివాహ వయసు 24.4 ఏళ్లుగా ఉండగా, గ్రామీణ ప్రాంతాల్లో ఇది 22.6 ఏళ్లుగా నమోదైంది.

**ఉన్నత చదువులు, ఉద్యోగాల వైపు మొగ్గు..**
అమ్మాయిల వివాహ వయసు చట్టబద్ధంగా 18 ఏళ్లు అయినా.. మారుతున్న కాలంతో పాటు అమ్మాయిలు ఉన్నత చదువులు, ఉద్యోగాలు చేసేందుకు ఆసక్తి చూపుతూ పెళ్లి ఆలస్యంగా చేసుకుంటున్నట్లుగా నివేదికల్లో తేలిందని ఎక్స్‌పర్ట్స్ చెబుతున్నారు. ఇక అమ్మాయిల పెళ్లి వయసును పురుషులతో సమానంగా 21 ఏళ్లకు పెంచేందుకు 2021లో మోడీ సర్కార్ గతంలోనే ఓ బిల్లును పార్లమెంట్‌లో **(మిగతా 3లో..)**

## నగరంలోని నిరుపేదలకు గుడ్‌న్యూస్


### క్యూర్ పరిధిలో లక్ష 'ఇందిరమ్మ LIG' ఇండ్లు



**నిర్భయవార్త ప్రతినిధి :హైదరాబాద్:**
గ్రామీణ ప్రాంతాలలో ఇందిరమ్మ ఇండ్లతో పేద కుటుంబాల సొంతింటి కలను సాకారం చేస్తున్న ప్రజా ప్రభుత్వం, ఇప్పుడు అదే సంకల్పంతో క్యూర్ పరిధిలోని పేదల సొంతింటి స్వప్నాన్ని నిజం చేసేందుకు మరో చారిత్రాత్మక అడుగు వేస్తోందని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆలోచనలకు అనుగుణంగా క్యూర్ పరిధిలో దశల వారీగా లక్ష ఎల్.ఐ.జీ. ఇందిరమ్మ ఇండ్లను నిర్మించబోతున్నామని, ఇందుకు సంబంధించి ఇప్పటికే పరిపాలనా అనుమతులు కూడా ఇవ్వడం జరిగిందన్నారు. మంగళవారం సచివాలయంలోని తన కార్యాలయంలో క్యూర్ పరిధిలో ఎల్ఐజీ ఇందిరమ్మ ఇండ్లపై హౌసింగ్ శాఖ అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. ఈ నెల 20వ తేదీన క్యూర్ పరిధిలో ఇందిరమ్మ ఎల్ఐజీ ఇండ్ల పథకానికి శ్రీకారం చుడుతున్నామని ప్రకటించారు. హైదరాబాద్, రంగారెడ్డి జిల్లాల ఇన్‌చార్జ్ మంత్రులు పొన్నం ప్రభాకర్, దుద్దిళ్ల శ్రీధర్ బాబు, హైదరాబాద్ జిల్లా మంత్రి మహ్మద్ అజారుద్దీన్‌తో **(మిగతా 3లో..)**

## కొండా సురేఖ VS కడియం శ్రీహరి..

### మంత్రి సురేఖకు మీనాక్షి నటరాజన్ కీలక సూచన



**నిర్భయవార్త ప్రతినిధి : హైదరాబాద్:**
తెలంగాణ కాంగ్రెస్‌లో స్టేషన్ ఘన్‌పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి వర్సెస్ మంత్రి కొండా సురేఖ మధ్య విభేదాలు చివరకు పార్టీ అధిష్టానం వద్దకు చేరాయి. ఈ ఇద్దరు నేతల మధ్య పచ్చగడ్డి వేస్తే భగ్గుమనేలా విభేదాలు కొనసాగుతున్న వేళ ఏఐసీసీ రాష్ట్ర కాంగ్రెస్ వ్యవహారాల ఇంఛార్జి మీనాక్షి నటరాజన్‌తో మంత్రి కొండా సురేఖ మంగళవారం హైదరాబాద్‌లో భేటీ అయ్యారు. తాజాగా ఆమెను కలిసిన మంత్రి కొండా సురేఖ, కడియం శ్రీహరి తీరుపై నాలుగు పేజీల ఫిర్యాదు లేఖను అందజేశారు. **(మిగతా 3లో..)**

## సింగరేణిని కేసీఆర్ తన జేబు సంస్థగా మార్చుకున్నారు

### కేంద్రమంత్రి కిషన్ రెడ్డి



**నిర్భయవార్త ప్రతినిధి : హైదరాబాద్:**
బీఆర్ఎస్ హయాంలో.. సింగరేణిని అప్పటి సీఎం కేసీఆర్ తన జేబు సంస్థగా మార్చుకున్నారని కేంద్రమంత్రి కిషన్ రెడ్డి ఆరోపించారు. భూపాలపల్లిలో బీజేపీ చేపట్టిన సింగరేణి భరోసా యాత్ర రెండోరోజు కార్యక్రమంలో మంగళవారం ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా కిషన్ రెడ్డి మాట్లాడుతూ.. కేసీఆర్ పాలనలో సింగరేణి 15 సంవత్సరాలు వెనుకబడిందని దుయ్యబట్టారు. కాంగ్రెస్ పాలనలో కూడా సింగరేణిలో అదే పరిస్థితి నెలకొందని, ప్రస్తుతం సంస్థకు లాభాలు లేక కార్మికులు ఆందోళన చెందుతున్నారన్నారు. సింగరేణి అభివృద్ధిపై కేసీఆర్ ఏనాడూ కేంద్రాన్ని సంప్రదించలేదన్నారు. **(మిగతా 3లో..)**

## టెక్నాలజీతోనే యువతకు ఉపాధి..

### కార్మికుల పాత్రపై కేంద్రమంత్రి కీలక వ్యాఖ్యలు

**నిర్భయవార్త ప్రతినిధి : హైదరాబాద్:**



ఏఐ సహాయంతో యువతో నైపుణ్యాలను పెంచవచ్చని కేంద్ర కార్మికశాఖ మంత్రి మన్ సుఖ్ మాండవీయ పేర్కొన్నారు. హైదరాబాద్‌లో మంగళవారం నిర్వహించిన బ్రిక్స్ ట్రేడ్ యూనియన్ ఫోరం సదస్సుకు ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సామాజిక భద్రత దిశగా అనేక కార్యక్రమాలు చేపట్టామని తెలిపారు. స్కిల్ ఇండియా మిషన్ ద్వారా వివిధ కార్యక్రమాలు నిర్వహించినట్లు వివరించారు. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, రోబోటిక్స్ టెక్నాలజీతో దేశంలో పెనుమార్పులు వస్తున్నాయని, లేటెస్ట్ టెక్నాలజీ వాడకంలో ప్రతిఒక్కరూ బాధ్యతాయుతంగా ఉండాలని సూచించారు. వీటివల్ల ఉద్యోగాలు పోతాయన్న భయాన్ని వీడి.. అందుకు తగ్గట్లుగా స్కిల్స్ పెంచుకోవాలని సూచించారు. పరిశ్రమలు, కార్మిక సంఘాలు కలిసి నడవాలని పిలుపునిచ్చారు. దేశ, రాష్ట్రాల అభివృద్ధిలో కార్మికుల పాత్ర ఎనలేనిదని ఈ సందర్భంగా మంత్రి మన్ సుఖ్ మాండవీయ కొనియాడారు. **(మిగతా 3లో..)**

నిర్భయవార్త

సంపాదకీయం

బుధవారం 15 జులై 2026

## రాజధాని రైతు వేదన

రాష్ట్ర విభజన జరిగి పుష్కర కాలం గడిచినా విభజిత ఆంధ్రప్రదేశ్‌కు రాజధానిగా అమరావతిని ప్రకటించి అంతే సమయం అయినా రెండు మార్లు దేశ ప్రధాని కేపిటల్ నిర్మాణానికి శంకుస్థాపనలు చేసినా రాజధాని ప్రాంత రైతుల రోదనలు ఇంకా కొనసాగడం ఏలికల కాఠిన్యానికి తిరుగులేని తార్కాణం. రాజధాని నిర్మాణానికి సమీకరణలో భూములిచ్చిన రైతుల వేదన ఒక రకమైతే తదుపరి దశల్లో భూములివ్వాల్సిన వారిది ఇంకో రకం ఆందోళన. బలవంతపు భూసేకరణ కిందకు వచ్చే వారి గోస చెప్పనలవికానిది. ఉండవల్లి నుంచి అమరావతి వెళ్లే సీడ్ యాక్సెస్ రోడ్డు నిర్మాణం ప్రారంభమై దాదాపు దశాబ్దం. వైసిపి హయాంలో మూడు ముక్కలాటతో రాజధాని నిర్మాణం కుంటుపడింది. కాగా ప్రతిపాదిత సీడ్ యాక్సెస్ రోడ్డు మధ్య మధ్యన ల్యాండ్ పూలింగ్‌కు 2.47 ఎకరాలిచ్చేందుకు రైతులు సుతరం అంగీకరించలేదు. ప్రభుత్వం, సిఆర్‌డిఎ ఇవ్వజూపిన పరిహారం తమకు న్యాయ సమ్మతంగా లేదంటూ పలు మార్లు ఆందోళనలు చేయడంతో పాటు ప్రభుత్వానికి విన్నవించారు. తాను పట్టిన కుందేలుకు మూడే కాళ్లు అన్న చందంగా పరిహారం విషయంలో ప్రభుత్వం భీష్మించింది. రైతులు సైతం ప్రభుత్వం నిర్ణయించి అవార్డు చేసిన పరిహారానికి ఒప్పుకోలేదు. తమకు న్యాయం చేయమని హైకోర్టును ఆశ్రయించారు. కోర్టులో కేసు ఉండగా, కోర్టులకు శని, ఆదివారాలు సెలవులున్న సమయంలో పక్కా వ్యూహంతో వందలాది మంది పోలీసులతో సిఆర్‌డిఎ, రెవెన్యూ అధికారులు రైతుల భూముల్లోకి అక్రమంగా చొరబడి దౌర్జన్యం చేయడం రాక్షసత్వాన్ని తెలుపుతుంది. రైతులు అడ్డు చెప్పినా, వేడుకున్నా మహిళలని కూడా చూడకుండా బలవంతంగా ఈడ్చిపారేసి జెసిబిలు, బుల్డోజర్లతో పంటలను ధ్వంసం చేసి నేలను చదును చేసి ఆగమేఘాల మీద రహదారి నిర్మాణానికి బరితెగించారు. తమకు అవార్డు పత్రాలు అందలేదని మొత్తుకున్నా వినిపించుకోలేదు. ఇదీ భవిష్యత్తు తరాల కోసం నిర్మించే రాజధానికి భూములిచ్చి సమిధలవుతున్న త్యాగధనుల పట్ల కూటమి ప్రభుత్వం అనుసరిస్తున్న విధానం!రాజధానికి తొలుత టిడిపి ప్రభుత్వం పూలింగ్‌కు ప్రతిపాదించినది 29 గ్రామాల్లోని 34 వేల ఎకరాలు. ప్రభుత్వ భూములతో కలిపితే తొలి దశలో తీసుకునేది 54 వేల ఎకరాలు. అసలు పూలింగ్ విధానమే పెద్ద మోసం. గ్యాంబ్లింగ్ వంటిది. రైతులకు కొన్నేళ్లపాటు కౌలు, వంటి తాత్కాలిక ఉపశమనాలు తప్ప పరిహారం రూపాయి ఇవ్వరు. ఎప్పటికో రిటర్నబుల్ ప్లాట్లు ఇస్తారు. వాటికి రేటు వస్తుందని నమ్మబలుకుతారు. ఫక్తు రియల్ ఎస్టేట్ దందా. ఇది నచ్చక రైతులు తమ భూములను ఇవ్వడానికి అంగీకరించలేదు. ఆ విధంగా తొలి దశలో రైతులు ఇవ్వకుండా ఉన్న 2,600 ఎకరాలను ప్రభుత్వం బలవంతంగా భూసేకరణ కింద తీసుకుంటోంది. ఆ విధంగా లాక్కొనే భూములకు అవార్డు పేరిట ధర నిర్ణయిస్తోంది. బహిరంగ మార్కెట్‌లో అక్కడ ఎకరం రూ.ఏడు కోట్ల వరకు ఉండగా సర్కార్ వారి పాట సుమారు రెండున్నర కోట్లు. ఈ భూముల ధరలనే ఆర్థిక సంస్థల వద్ద రుణాల కోసం ఎకరం రూ.50 కోట్ల వరకు చూపిస్తోందని రైతులు అంటున్నారు. తరతరాలుగా భూములను అన్ని హక్కులతో అనుభవిస్తున్న, అదే జీవనాధారం అయిన రైతుల భూములపై ప్రభుత్వం చేస్తున్న వ్యాపారం క్రూరత్వంతో కూడుకున్నది.రాజధానికి అన్నేసి వేల ఎకరాలెందుకన్న అభ్యంతరాలు తొలి దశ సమయంలోనే రాగా, ఇప్పుడు మరిన్ని దశల్లో భూములు తీసుకునేందుకు ప్రభుత్వం చేస్తున్న ప్రయత్నం రాజధాని రైతుల్లో గుబులు పుట్టిస్తోంది. తొలి విడతలో పూలింగ్‌కు భూములిచ్చిన వేల మందికి ఇస్తామన్న రిటర్నబుల్ ప్లాట్లు అభివృద్ధి చేసి ఇవ్వనేలేదు. ఇచ్చినవి చెరువుల్లో, పనికిరాని ప్రాంతాల్లో కేటాయించారన్న ఆందోళన రైతుల్లో నెలకొంది. భవిష్యత్తులో సమీకరించే 50 వేల ఎకరాల, రైతుల పరిస్థితి ఏంటన్న ప్రశ్నకు ప్రభుత్వం వద్ద సరైన సమాధానం లేదు. నయానో భయానో పూలింగ్, భూసేకరణల ద్వారా లక్ష ఎకరాల వరకు రాజధానికి తీసుకోవాలన్నది ప్రభుత్వ లక్ష్యంగా కనిపిస్తోంది. గతంలో చెప్పిన బాహుబలి రాజధాని కాస్తా డబుల్, ట్రిపుల్ బాహుబలి రూపాన్ని సంతరించుకుంటోంది. ఇంతటి రాజధాని నిర్మాణానికి కేంద్రం ఇచ్చే సహాయమేంటో తెలీదు. విభజన చట్టంలో రాజధాని నిర్మాణానికి కేంద్రం నిధులివ్వాలని ఉంది. కేంద్రమేమో రుణాలిప్పిస్తామంటోంది. ఆ అప్పులు ప్రజలే తీర్చాలి. నిర్మించేది ప్రజా రాజధాని కాదు. కార్పొరేట్ల కేపిటల్. భూములిచ్చిన రైతులకు, ప్రజలకు స్థానం ఉండదు.

# పారిశ్రామిక ప్రమాదాలు ఆగేదెన్నడు?





వరుసగా జరుగుతున్న పారిశ్రామిక ప్రమాదాలు ఉపరితల అంశాలతో ఆగకుండా, మౌనం వీడి వాటి మూలాలపై మాట్లాడాల్సిన అవసరాన్ని నొక్కిచెబుతున్నాయి. భద్రతా వైఫల్యాలతో వాటిల్లే భవిష్యత్ ప్రమాదంపై హెచ్చరిస్తున్నాయి. భారత దేశ పరిశ్రమలలో భద్రతకు పరిశ్రమాధిపతులు ప్రాధాన్యత ఇవ్వని కారణంగా ప్రమాదాల సంఖ్య పెరుగుతోంది. 2015 నుంచి 2024 మధ్య నమోదైన ప్రమాదాల్లో దాదాపు 7,150 మృతి చెందారు. ఈ ప్రమాదాల్లో అత్యధికం గుజరాత్, మహారాష్ట్ర, ఛత్తీస్‌గఢ్, ఉత్తరప్రదేశ్‌లో నమోదైనట్లు కార్మిక మంత్రిత్వశాఖ గణాంకాలు చెబుతున్నాయి. దశాబ్ద కాలంగా ఆంధ్రప్రదేశ్, తమిళనాడులో ప్రమాదాలు పెరుగుతున్నాయి. 2022లో సెంటర్ ఫర్ సైన్సు అండ్ ఎన్విరాన్‌మెంట్ (సి.ఎస్.ఇ) అధ్యయనం ప్రకారం 2020 తరువాత 30 నెలల్లో దేశంలో 130కి పైగా జరిగిన రసాయన ప్రమాదాల్లో 200 మంది మరణించారు. 300 మందికి పైగా గాయపడ్డారు. డైరెక్టరేట్ జనరల్ ఫ్యాక్టరీ అడ్వైజ్ సర్వీస్ అండ్ లేబర్ ఇన్‌స్టిట్యూట్స్ (డి.జి.ఎఫ్.ఎ.ఎస్.ఎల్.ఐ) ప్రకారం భారత దేశంలో నమోదైన ఫ్యాక్టరీలలో సగటున ప్రతి రెండు రోజులకు ఒక పెద్ద పారిశ్రామిక ప్రమాదం జరుగుతోంది. విశాఖ ఉక్కు స్టీల్‌ప్లాంట్‌లో స్టాండర్డ్ ఆపరేటింగ్ ప్రొసీజర్ పాటించకపోవడంతో జూన్ 8న జరిగిన భారీ ప్రమాదంలో 10 మంది కార్మికులు మృతిచెందారు. పని ప్రదేశంలో భద్రతా ప్రమాణాలు అమలు చేయని విషయం తాజాగా మరోసారి చర్చకు వచ్చింది. దేశంలో ఏ స్థాయి పరిశ్రమలో ప్రమాదం జరిగినా యాజమాన్య భద్రతా ప్రమాణాల వైఫల్యాలు బహిర్గతమవుతూనే వున్నాయి.గతంలో ప్రైవేటు పరిశ్రమల్లో జరిగే ప్రమాదాలు, ఇప్పుడు ప్రభుత్వ రంగ పరిశ్రమలకూ వ్యాపించాయి. ప్రభుత్వ రంగ పరిశ్రమలు, సంస్థలను వదిలించుకొని, ప్రైవేటు వ్యక్తుల చేతుల్లో పెట్టాలన్న ప్రభుత్వ ఆలోచనలో వచ్చిన మార్పుతో భద్రతను విస్మరించాయి. కార్మికుల భద్రత తమ బాధ్యత కాదన్నట్లు వ్యవహరిస్తున్నాయి. ఇవి ప్రభుత్వ, ప్రైవేటు పరిశ్రమల్లో ప్రమాదాలు పెరగడానికి దారితీస్తున్నాయి. రాష్ట్రంలో ప్రభుత్వమేదైనా యజమానుల లాభాలకు గ్యారంటీ ఇస్తున్నాయేగానీ పని ప్రదేశంలో ప్రమాదాలకు గురవుతున్న కార్మికుల ప్రాణాలకు భరోసా ఇవ్వడంలేదు.ప్రైవేటు పరిశ్రమాధిపతులకు ప్రజల ఆస్తులను దోచిపెట్టి, కార్మిక చట్టాలను యజమానులకు అనుకూలంగా సవరించి, కార్మిక హక్కులను బలహీనం చేయడం, భద్రతా ప్రమాణాలకు ప్రాధాన్యత ఇవ్వకపోవడంతో కార్పొరేట్లు, బడా వ్యాపారులు బహిరంగ చట్ట ఉల్లంఘనలకు పాల్పడిన కారణంగా ప్రమాదాలు పెరుగుతున్నాయి. 1948 ఫ్యాక్టరీల చట్టంలోని సెక్షన్ 41జి ప్రకారం పరిశ్రమల్లో కార్మికుల భద్రత, ఆరోగ్యం, పర్యావరణ పరిరక్షణ కోసం కార్మిక, యాజమాన్య ప్రతినిధులు, సంబంధిత అధికారులతో భద్రతా కమిటీ ఏర్పాటు చేయాలి. కనీసం ప్రతీ మూడు నెలలకు ఒకసారి సమావేశమై భద్రతను సమీక్షించి, లోపాలను యాజమాన్యం సరిచేయాలి.ఎటువంటి భౌతిక తనిఖీలు నిర్వహించకుండానే పరిశ్రమలకు రోజుల వ్యవధిలో అనుమతులు జారీ చేసే స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్‌ను ప్రభుత్వం తీసుకొచ్చింది. పరిశ్రమ నిర్మాణంలోనూ, ఉత్పత్తి ప్రారంభానికి ముందు పరిశీలించే ఉన్నత ప్రమాణాలు వదిలేసింది. అగ్నిమాపక శాఖ నిరభ్యంతర పత్రం, పరిశ్రమల్లో అగ్నిమాపక వ్యవస్థలు, అలారాలు, సెన్సార్లు, ఎక్స్‌టింగ్విషర్లు, ఫైర్ ఎగ్జిట్లు లేకుండానే నిర్వహిస్తున్న పరిశ్రమాధిపతులున్నారు. నిర్మాణ ఖర్చులు తగ్గించుకొనేందుకు పరిపాలనా కార్యాలయాలను పరిశ్రమలకు పక్కనే నిర్మిస్తున్నారు. దేశంలో నమోదైన పరిశ్రమల ప్రమాదాల్లో రోజుకు సగటున ముగ్గురు కార్మికులు మృతి చెందుతున్నారు. పని ప్రదేశంలో ప్రతీ సంవత్సరం 31 శాతం గాయాల పాలయ్యేవారి సంఖ్య పెరుగుతుందని నివేదికలు చెబుతున్నాయి.పరిశ్రమ నిర్మాణ ఉల్లంఘనలకు పాల్పడిన, భద్రతను విస్మరిస్తున్న యాజమాన్యంపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలి. యంత్రాలను అప్‌గ్రేడ్ చేయించి, అధునాతన భద్రతా సాంకేతికతను ఉపయోగించే వ్యవస్థను ఏర్పాటు చేయాలి. కానీ ఈ పని ప్రభుత్వాలు చేయడానికి సుముఖంగా వున్నట్లు కనిపించడంలేదు. మన రాష్ట్రంలో 24,300 పరిశ్రమలకు ఎనిమిది మంది ఫ్యాక్టరీ ఇనస్పెక్టర్లు వున్నారు. మూడు వేల పరిశ్రమలకు ఒక ఇన్‌స్పెక్టర్ వున్నారు. రాష్ట్రంలో అత్యధిక ప్రభుత్వ, ఫార్మా, ఇతర పరిశ్రమలున్న విశాఖపట్నం, అనకాపల్లి జిల్లాల్లో ఫ్యాక్టరీ ఇన్‌స్పెక్టరే లేరు. గతంలో పరిశ్రమలను తనిఖీ చేసే అధికారం, ప్రమాదాలకు కారణమైన యాజమానులను ప్రాసిక్యూషన్ చేసే అధికారం ఫ్యాక్టరీ ఇన్‌స్పెక్టర్లకు వుండేది. ఇపుడా అధికారాన్ని టిడిపి కూటమి ప్రభుత్వం తన చేతిలోకి తీసుకుంది.పరిశ్రమలలో ప్రమాదాల నివారణకు భద్రతపై జవాబుదారీతనం పెంచేలా దేశ వ్యాపిత వ్యవస్థను ఏర్పాటుచేసి బలోపేతం చేయాలి. నిబంధనలు పాటించని యజమానులకు జరిమానాలు భారీగా విధించాలి. శిక్షలు కఠినంగా వుండాలి. పరిశ్రమ స్థాయి, ఉత్పత్తి సామర్థ్యంతో నిమిత్తం లేకుండా చట్టబద్ధమైన ఏకీకృత వ్యవస్థను ఏర్పాటుచేయాలి. ఆ తరహా వ్యవస్థను సాధించుకొనే వరకు ప్రభుత్వాలపై ఒత్తిడి తేవాలి. కార్మికులకు పౌర సమాజం తోడుగా నిలబడాలి.

**గుల్ల కాంతారావు**

# ‘లివ్ ఇన్’పై సమగ్ర చట్టం అవసరం

నేటి ‘జెన్ జీ’ యువతరం ‘లివ్ ఇన్ రిలేషన్’లో ఉండడానికి ఇష్టపడుతున్నది. పెళ్లి వలన ఏర్పడే బాధ్యతలు, బంధాలు ఇవేమీ లేకుండా, ఇష్టమైనంత కాలం కలసి ఉండి, ఏ చట్టపరమైన అడ్డంకులు లేకుండా ఎప్పుడైనా విడిపోగలగడమే ఈ ‘లివ్ ఇన్ రిలేషన్’ ప్రత్యేకత. మేజర్ అయిన వారు ఇష్టానుసారం, ఎవరినైనా పెళ్లి చేసుకునే హక్కు లేదా ఎవరితోనైనా కలిసి ఉండే హక్కు ఉందనీ, అనైతికంగా అనిపించినా అది నేరం కాదనీ 2006లోనే ‘లతా సింగ్ వర్సెస్ ఉత్తరప్రదేశ్’ ప్రభుత్వం కేసులో సుప్రీంకోర్టు స్పష్టం చేసింది. మరింత లోతుగా విశ్లేషిస్తూ, ఇదే అభిప్రాయాన్ని మరింత దృఢంగా, మరింత స్పష్టంగా సుప్రీంకోర్టు ‘ఖుష్బూ వర్సెస్ కన్నియమ్మాల్’ కేసులో వెల్లడించింది. ‘ఇద్దరు వ్యక్తులు పెళ్లిని పోలిన సంబంధంలో కలిసి ఒకే గృహంలో నివసిస్తూ, అందులో ఒకరు గృహహింసకు గురైనప్పుడు ఫిర్యాదు చేయవచ్చ’ని పేర్కొంటూ ‘గృహహింస చట్టం--2005’ కూడా ‘లివ్ ఇన్ రిలేషన్’ను గుర్తించిందని వర్ష కపూర్ కేసులో ఢిల్లీ హైకోర్టు తెలిపింది. ఇందిరాశర్మ కేసులో అన్ని సంబంధాలు ‘లివ్ ఇన్ రిలేషన్’ కాలేవని సుప్రీంకోర్టు తెలిపింది. ఈ కేసులో.. ఈ విషయం తెలిసి కూడా ఆమె పెళ్లై పిల్లలు ఉన్న వ్యక్తితో 18 ఏళ్లు కలిసి జీవించింది. ఆ తరువాత, అతను ఆమె నుంచి దూరమవ్వడంతో, మెయింటెనెన్స్ కావాలని గృహహింస చట్టం కింద కేసు వేసింది. ఇటువంటి సంబంధాలు ‘లివ్ ఇన్ రిలేషన్’ కోవలోకి రావని చెప్తూ, పార్లమెంటు దీనిపై చట్టం చేయాల్సిన ఆవశ్యకతను గుర్తు చేసింది. మరి ‘లివ్ ఇన్ రిలేషన్’లో పిల్లలు పుడితే? ఒకప్పుడు పెళ్లి కాకుండా పుట్టిన పిల్లలను అక్రమ సంతానంగా పరిగణించేవారు. అయితే, చట్ట విరుద్ధ వివాహంలో కన్న సంతానాన్నీ సక్రమంగానే పరిగణించాలని, తల్లిదండ్రుల ఆస్తుల్లో వారికి వాటా కూడా లభిస్తుందని 1976లో హిందూ వివాహ సవరణ ద్వారా చట్టంలో మార్పు చేశారు. అలాగే, ‘ఎస్పీఎస్ బాలసుబ్రమణ్యం వర్సెస్ సురుత్తేయన్’ కేసులో చాలా కాలం ‘లివ్--ఇన్’ సంబంధంలో ఉండి పిల్లలు పుడితే వారిని సక్రమ సంతానంగానే పరిగణించాలని, వారికి కూడా తల్లిదండ్రుల ఆస్తుల్లో వాటా లభిస్తుందని సుప్రీంకోర్టు చెప్పింది. అయితే, ‘భారతమాత వర్సెస్ విజయా రంగనాథన్’ కేసులో పూర్వీకుల ఆస్తిలో వాటా మాత్రం రాదని చెప్పింది. 2018లో.. లివ్ ఇన్ రిలేషన్‌షిప్‌లో పుట్టిన పిల్లలకు చట్టబద్ధత కల్పించడానికి చట్టం తీసుకురావాలని ప్రభుత్వానికి లా కమిషన్ సిఫారసు చేసింది. కానీ, పార్లమెంటు ఇంతవరకు దీనిపై చట్టం చేయలేదు.




కోర్టులు మాత్రం లివ్ ఇన్ సంబంధాన్ని గుర్తించాయి. అయితే, ఉత్తరాఖండ్ రాష్ట్రం, 2025 నుంచి యూనిఫామ్ సివిల్ కోడ్ అమలు చేసింది. దీనిలో భాగంగా, లివ్ ఇన్ సంబంధాన్ని నిర్వచించి ఎన్నో కఠిన నియమ నిబంధనలను ఏర్పరచింది. అవి: ఒక ‘లివ్ ఇన్’ సంబంధంలో ఉన్నప్పుడు మరో ‘లివ్ ఇన్’ సంబంధంలో ఉండరాదు. కేవలం మేజర్ అయినవారు మాత్రమే లివ్ ఇన్ సంబంధంలో ఉండవచ్చు. కానీ, 21 ఏళ్ల కంటే తక్కువ వయసున్నవారి విషయంలో ఆ వ్యక్తుల తల్లిదండ్రులకు వారి లివ్ ఇన్ సంబంధం గురించి సబ్ రిజిస్ట్రార్ తెలియపరచాలి. లివ్ ఇన్ సంబంధాన్ని మొదలుపెట్టిన 30 రోజుల్లోగా, రిజిస్ట్రేషన్ చేసి, ధ్రువపత్రం పొందాలి. రిజిస్ట్రేషన్ కాగానే, సబ్-రిజిస్ట్రార్ సంబంధిత పోలీస్ స్టేషన్‌కు సమాచారమందించాలి. అలాగే, లివ్ ఇన్‌కు ఇరువురిలో ఎవరైనా, ఎప్పుడైనా స్వస్తి పలకవచ్చు. లివ్ ఇన్ సంబంధం ముగిసిపోయినప్పుడు కూడా మళ్లీ రిజిస్ట్రార్‌కు సమాచారమివ్వాలి. ఈ నియమాన్ని అతిక్రమిస్తే, మూడు నెలల వరకు జైలు శిక్ష, పదివేల రూపాయల వరకు జరిమానా, లేక ఈ రెండూ విధించవచ్చు. లివ్ ఇన్ పార్టనర్స్‌కు కొన్ని హక్కులు కూడా కల్పించారు. లివ్ ఇన్ రిలేషన్‌షిప్‌లో ఉన్న మహిళ మెయింటెనెన్స్ భృతి కోసం కోర్టుకు దరఖాస్తు చేయవచ్చు. కాబట్టి, లివ్ ఇన్ సంబంధాలకు చట్టబద్ధత ఉన్నట్టే లెక్క. కానీ ఈ సంబంధాలు పెరిగిపోతున్న నేపథ్యంలో, సుప్రీంకోర్టు సూచించినట్లుగా, త్వరగా ఒక సమగ్ర చట్టం చేయాల్సిన బాధ్యత కేంద్ర ప్రభుత్వంపై ఉన్నది.

**కె.ఎస్. హరీశ్‌కుమార్**

## మూడు జిల్లాల్లో పర్యటించనున్న సీఎం రేవంత్..

నిర్భయవార్త ప్రతినిధి : హైదరాబాద్:
తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బుధవారం మూడు జిల్లాల్లో పర్యటించనున్నారు. రంగారెడ్డి, మహబూబ్‌నగర్, వనపర్తి జిల్లాల్లో పర్యటించి పలు ప్రారంభోత్సవాలు, శంకుస్థాపన కార్యక్రమాలకు శ్రీకారం చుట్టనున్నారు. రంగారెడ్డి జిల్లా ఫ్యూచర్ సిటీలో అమెజాన్ డేటా సెంటర్‌కు సీఎం రేవంత్ భూమిపూజ చేయనున్నారు. మహబూబ్‌నగర్ జిల్లా దివిటిపల్లిలో అమరరాజా సెల్ తయారీ యూనిట్‌ను ప్రారంభించనున్నారు. అలాగే వనపర్తి జిల్లా కొత్తకోటలో బాలికల ఉన్నత పాఠశాల భవనం ప్రారంభోత్సవం చేయనున్నారు. ఈ మేరకు సీఎం రేవంత్ పర్యటనకు సంబంధించిన షెడ్యూల్ విడుదలైంది. సీఎం రేవంత్ రెడ్డి అధికారిక పర్యటన షెడ్యూల్ ప్రకారం.. బుధవారం మధ్యాహ్నం 12:00 గంటలకు శంషాబాద్ రాజీవ్ గాంధీ అంతర్జాతీయ విమానాశ్రయం నుంచి హెలికాప్టర్‌లో రంగారెడ్డి జిల్లా ఫ్యూచర్ సిటీకి బయలుదేరుతారు. 12:15 గంటలకు ఫ్యూచర్ సిటీలోని అమెజాన్ డేటా సెంటర్ వేదికకు చేరుకుంటారు.

## ఇక అమ్మాయిల పెళ్లి వయసు 21 ఏళ్లు?

(మొదటి పేజీ తరువాయి)
ప్రవేశపెట్టింది. అయితే, ఆ బిల్లు పార్లమెంటరీ కమిటీ పరిశీలనలో ఉండగానే 17వ లోక్‌సభ రద్దు కావడంతో అది అక్కడితో ఎండ్ అయింది. ఈ నేపథ్యంలో రాబోయే 2027 జనగణన ప్రక్రియ పూర్తయిన తర్వాత లభించే అధికారిక జనాభా గణాంకాల ఆధారంగా కేంద్ర ప్రభుత్వం ఈ బిల్లును తిరిగి ప్రవేశపెట్టి చట్టరూపం తీసుకురావాలని యోచిస్తోంది. మహిళల ఆరోగ్యం, పోషకాహార లోపాలను నివారించడం, లింగ సమానత్వాన్ని పెంపొందించడంలో తీసుకురాబోయే కొత్త చట్టం ఉపకరిస్తుందని కేంద్ర ప్రభుత్వ వర్గాలు తెలిపాయి.

## పుష్కరాలతో ధర్మపురి ఆలయాల వైభవాన్ని ప్రపంచానికి చాటుతాం

నిర్భయవార్త ప్రతినిధి :ధర్మపురి:
2027 జూలైలో జరగనున్న గోదావరి పుష్కరాల సందర్భంగా ధర్మపురి



ఆలయాల చారిత్రక వైభవాన్ని ప్రపంచానికి చాటిచెప్పడంతో పాటు భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా అన్ని ఏర్పాట్లు చేస్తామని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ తెలిపారు. మంగళవారం ధర్మపురిలో దేవాదాయ శాఖ కమిషనర్ హనుమంతరావు, జగిత్యాల జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్తో కలిసి వివిధ శాఖల అధికారులతో పుష్కరాల ఏర్పాట్లను మంత్రి పరిశీలించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. గోదావరి పుష్కరాల ఏర్పాట్లపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రత్యేక దృష్టి సారించారని తెలిపారు. బాసర నుంచి భద్రాచలం వరకు ఉన్న ప్రధాన ఆలయాల అభివృద్ధికి సమగ్ర ప్రణాళికలు సిద్ధం చేసినట్లు చెప్పారు. పుష్కరాలకు వచ్చే భక్తుల సౌకర్యాల కోసం ప్రభుత్వం రూ.1,000 కోట్లు కేటాయించిందని, ఇందులో భాగంగా ధర్మపురి, కోటిలింగాల క్షేత్రాల అభివృద్ధికి తొలి విడతగా రూ.117 కోట్లు మంజూరు చేసినట్లు వెల్లడించారు. ధర్మపురిలో శ్రీ ఉగ్ర నరసింహస్వామి దేవాలయ అభివృద్ధితో పాటు వీఐపీ ఘాట్ల నిర్మాణం చేపడతామని, కోటిలింగాల దేవస్థానం అభివృద్ధి, వెల్గటూరు ప్రధాన రహదారి నుంచి కోటిలింగాల వరకు నాలుగు లైన్ల రహదారి నిర్మాణం చేపడుతున్నట్లు తెలిపారు. అలాగే ధర్మపురిలో అమ్మ ఫంక్షన్ హాల్ నుంచి రాజారం రోడ్డు వరకు ప్రత్యేక రహదారి నిర్మాణానికి ప్రణాళికలు సిద్ధం చేస్తున్నామని చెప్పారు. పుష్కరాల ఏర్పాట్ల కోసం ధర్మపురికి మరో రూ.60 కోట్ల అదనపు నిధులు తీసుకురావడానికి ప్రయత్నిస్తున్నట్లు మంత్రి వెల్లడించారు. రాష్ట్రంలోని ప్రముఖ ఆలయాలకు ప్రపంచస్థాయి గుర్తింపు తీసుకొచ్చే లక్ష్యంతో ప్రభుత్వం పనిచేస్తోందని, బాసర, కాళేశ్వరం, ధర్మపురి, భద్రాచలం వంటి పుణ్యక్షేత్రాలను మాస్టర్ ప్లాన్‌తో అభివృద్ధి చేసి టెంపుల్ సిటీలుగా తీర్చిదిద్దనున్నట్లు పేర్కొన్నారు. ధర్మపురి మాస్టర్ ప్లాన్‌ను కూడా త్వరలో అమలు చేస్తామని హామీ ఇచ్చారు. అంతకుముందు మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్, దేవాదాయ శాఖ కమిషనర్ హనుమంతరావుతో కలిసి ధర్మపురి శ్రీ లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయంలో పనిచేస్తున్న అర్చకులకు వేతనాల పెంపు ఉత్తర్వులను అందజేశారు. అనంతరం కోటిలింగాల క్షేత్రాన్ని సందర్శించి కోటేశ్వరస్వామిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అక్కడ పుష్కరాల ఏర్పాట్లకు చేపట్టాల్సిన పనులను అధికారులు పరిశీలించారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ రాజగౌడ్, ఆర్డీవో మధుసూదన్ గౌడ్, తహసీల్దార్ శేఖర్, ఎంపీడీవో కృపాకర్, ధర్మపురి మున్సిపల్ చైర్‌పర్సన్ వేముల నాగలక్ష్మి, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ సంఘనభట్ల దినేష్, ఆలయ చైర్మన్ పూదరి రమేష్, ఈవోలు శ్రీనివాస్, కాంతారెడ్డి, మున్సిపల్ కౌన్సిలర్లు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# కులాలను దూషించే సంస్కృతిని సహించం

**గతంలో ఎన్నడూ లేని ఈ సంస్కృతిని కొందరు తీసుకురావడం ఆవేదన కలిగిస్తుంది**
**పార్టీ అధిష్టాన పెద్దలు పరిస్థితిని సమీక్షిస్తున్నారు**
**బీసీ ఎస్సీ ఎస్టీ వర్గాలకు కాంగ్రెస్ ఎప్పుడు అండగా ఉంటుంది**
**అనుచిత వ్యాఖ్యలు చేసిన వారిపై అధిష్టానం చర్యలు తీసుకుంటుంది..**
**విలేకరుల సమావేశంలో యువజన కాంగ్రెస్ మాజీ, ప్రస్తుతం నేతలు**



నిర్భయవార్త ప్రతినిధి :ఎల్బీనగర్:
కులాలను దూషించే సంస్కృతి కాంగ్రెస్ లో ఎప్పుడూ లేదని, కానీ యువజన కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షుడు జక్కిడి శివ చరణ్ రెడ్డి, ఆయన తండ్రి ప్రభాకర్ రెడ్డిలు మాట్లాడిన అనుచిత వ్యాఖ్యలు బీసీ వర్గాలను కలత చెందేలా చేశాయని యువజన కాంగ్రెస్ నాయకులు పేర్కొన్నారు. యువజన కాంగ్రెస్ మాజీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శులు భీమిడి రామకృష్ణారెడ్డి , పర్వతి గణేష్ రెడ్డి, పన్యాల జైపాల్ రెడ్డి,ఎన్ ఎస్ యు ఐ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వినయ్ పటేల్, ప్రస్తుత యూత్ కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షుడు సాయి నికేష్, తదితరులు విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... శివ చరణ్ రెడ్డి, ప్రభాకర్ రెడ్డిలు చేసిన వ్యాఖ్యలతో యాదవులు, గౌడ్స్, బీసీలు ఆందోళనలు చేయాల్సిన పరిస్థితులు ఏర్పడ్డాయన్నారు. అవగాహన లేని దుందుడుకు మాటలతో పార్టీకి నష్టం కలిగించేలా వారు మాట్లాడడం సరికాదన్నారు. నియోజకవర్గంలో యాదవ, గౌడ్స్, బీసీ సంఘాలు చేస్తున్న ఆందోళనలు కాంగ్రెస్ పార్టీ యువ నాయకులుగా తమకు బాధ కలిగిస్తున్నాయన్నారు. కాంగ్రెస్ పార్టీ ప్రతిష్ట దెబ్బతినేలా, పార్టీకి నష్టం కలిగించేలా ఎవరు మాట్లాడినా.. వారు ఎంతటి వారైనా అధిష్టానం చర్యలు తీసుకుంటుందని పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీ అంటేనే ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ అట్టడుగు వర్గాలకు అండదండలుగా ఉండే పార్టీ అన్నారు. అలాంటి బీసీ వర్గాలపై అనుచిత వ్యాఖ్యలు చేసిన శివ చరణ్ రెడ్డి, ప్రభాకర్ రెడ్డి లు బేషరతుగా క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు. రెండు రోజులుగా నియోజకవర్గంలో జరుగుతున్న ఆందోళనలు, కాంగ్రెస్ పార్టీ ప్రతిష్టకు జరుగుతున్న నష్టాన్ని పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి, టీపీసీసీ క్యాంపెయిన్ కమిటీ చైర్మన్, మాజీ ఎంపీ మధుయాష్కి , రోడ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ మాజీ చైర్మన్ మల్ రెడ్డి రామ్ రెడ్డి సమీక్షిస్తున్నారని.. ఈ విషయాన్ని టీపీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ , ప్రభుత్వ సలహాదారు వేం నరేందర్ రెడ్డి వాళ్ల దృష్టికి కూడా తీసుకు వెళ్లామని పేర్కొన్నారు. శివ చరణ్ రెడ్డి, ప్రభాకర్ రెడ్డిలు చేసిన అనుచిత వ్యాఖ్యలను అధిష్టానం పరిశీలిస్తుందని.. పూర్తిస్థాయి విచారణ తర్వాత వారి పై చర్యలు ఉంటాయని పేర్కొన్నారు. గత రెండు రోజులుగా జరిగిన పరిణామాల వల్ల ఎల్బీ నగర్ నియోజక వర్గంలో కాంగ్రెస్ పార్టీ ప్రతిష్ఠ దెబ్బతింటోందని మేము భావిస్తున్నామన్నారు. తామంతా ఎన్నో సంవత్సరాలుగా కాంగ్రెస్ పార్టీ మరియు యూత్ కాంగ్రెస్ బలోపేతం కోసం అంకిత భావంతో పనిచేస్తున్నామన్నారు.

## కొండా సురేఖ VS కడియం శ్రీహరి..

(మొదటి పేజీ తరువాయి)



**ఆత్మగౌరవం దెబ్బతీస్తున్నారని ఆవేదన:**
మీనాక్షి నటరాజన్‌తో జరిగిన భేటీలో కొండా సురేఖ తన అసంతృప్తిని వ్యక్తం చేసినట్లు సమాచారం. కడియం శ్రీహరి వ్యవహారశైలిపై సుమారు నాలుగు పేజీల ఫిర్యాదు లేఖను మీనాక్షి నటరాజన్ కు అందజేసిన కొండా సురేఖ తనకు సమాచారం ఇవ్వకుండా, తన పరిధిలోని దేవాదాయ శాఖపై కడియం శ్రీహరి సమీక్షలు నిర్వహించడం పరిపాలనా వ్యవస్థకు విరుద్ధమని ఆమె తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేసినట్లు సమాచారం. ఇది తన ఆత్మగౌరవాన్ని దెబ్బతీసేలా ఉందని, తనను కావాలనే ఇబ్బందులకు గురి చేస్తున్నారని సురేఖ ఆవేదన వ్యక్తం తెలుస్తోంది. తన పని తాను చేసుకుంటుంటే, అనవసరంగా వివాదాల్లోకి లాగుతున్నారని, కడియం శ్రీహరి తీరు సరికాదని ఆమె ఇంఛార్జికి వివరించినట్లు తెలుస్తోంది. అయితే కడియం శ్రీహరి విషయాన్ని ఇప్పటికే సీఎం రేవంత్ రెడ్డి, టీపీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్, ఏఐసీసీ పెద్దలకు ఫిర్యాదు చేసిన మంత్రి.. మంగళవారం మీనాక్షి నటరాజన్ దృష్టికి తీసుకెళ్లారు.

**చిన్న విషయాలను పట్టించుకోకండి:**
మంత్రి కొండా సురేఖ వాదనలను విన్న మీనాక్షి నటరాజన్.. ఆమెకు పలు సూచనలు చేసినట్లు తెలుస్తోంది. చిన్న చిన్న విషయాలను పట్టించుకోవాల్సిన అవసరం లేదని, రాష్ట్రంలో పార్టీకి, ప్రభుత్వానికి మంచి పేరు వచ్చేలా పని చేయాలని సూచించినట్లు సమాచారం. మీరు ఒక బీసీ లీడర్‌గా పార్టీలో పెద్ద బాధ్యతను కలిగి ఉన్నారని కాబట్టి, వివాదాలకు తావివ్వకుండా, పార్టీని బలోపేతం చేసే దిశగా దృష్టి పెట్టాలని మీనాక్షి స్పష్టం చేసినట్లు తెలిసింది. చాలా కాలంగా ఈ ఇద్దరు నేతల మధ్య విభేదాలు కొనసాగుతుండగా తాజాగా దేవాదాయ శాఖపై సమీక్షతో మరోసారి మాటల యుద్ధం అధిష్టానం జోక్యంతోనైనా ఈ 'కౌంటర్-ఎన్‌కౌంటర్' రాజకీయాలకు తెరపడుతుందో లేదో చూడాలి.

## టెక్నాలజీతోనే యువతకు ఉపాధి..

(మొదటి పేజీ తరువాయి)
బ్రిక్స్ కూటమిలో ఉన్న దేశాలు కూడా అభివృద్ధిపై పరస్పరం సహకరించుకుంటూ ముందుకెళ్లాల్సిన అవసరం ఉందన్నారు. టెక్నాలజీలో వస్తోన్న మార్పులకు అనుగుణంగా స్కిల్ ఇండియా మిషన్ ద్వారా సరికొత్త కోర్సుల్ని అందుబాటులోకి తీసుకువస్తామన్నారు. అసంఘటిత రంగ కార్మికులను ఒకే గొడుగు కిందికి తెచ్చేందుకు కేంద్రం తీసుకొచ్చిన ఈ-శ్రమ్ పోర్టల్ విజయవంతమైందని, దీని ద్వారా కార్మికులకు సామాజిక భద్రత పథకాలు నేరుగా అందుతున్నాయని ఆయన గుర్తుచేశారు. భారతీయ కార్మికులకు అంతర్జాతీయంగా మరిన్ని ఉపాధి అవకాశాలు లభించేలా పరస్పర వలస, ఉపాధి ఒప్పందాలపై దృష్టి పెడుతున్నట్లు మంత్రి పేర్కొన్నారు.

## సింగరేణిని కేసీఆర్ తన జేబు సంస్థగా మార్చుకున్నారు

(మొదటి పేజీ తరువాయి)
సింగరేణి వాళ్ల తాత జాగీరు అన్న చందంగా గత, ప్రస్తుత ప్రభుత్వాలు వ్యవహరించాయని ఆరోపించారు. సింగరేణి పేరుతో బీఆర్ఎస్ నేతలు వేలకోట్ల రూపాయలను దోచుకున్నారన్నారు. సింగరేణి నిధులను ఆ ప్రాంతంలోనే ఖర్చు చేయకుండా.. కేసీఆర్ కుటుంబ సభ్యుల నియోజకవర్గాల్లో ఖర్చు చేశారని, గతంలో కేంద్రం మనకు కోల్ బ్లాక్ లు ఇచ్చినా కేసీఆర్ పట్టించుకోలేదన్నారు. కేసీఆర్ పాలనలో జెన్ కో కు రూ.8,958 కోట్ల అప్పు ఉంటే.. రేవంత్ పాలనలో అది రూ.26,875 కోట్లకు చేరిందన్నారు. ఇప్పుడు అప్పుకోసం సీఎం రేవంత్ తమను బెదిరించే స్థాయికి వచ్చారన్నారు. సింగరేణిలో నాణ్యమైన బొగ్గు లేదని చెప్తున్నారని, ఇది చాలా ప్రమాదకరమైన విషయంగా పరిగణించాలని కేంద్రమంత్రి కిషన్ రెడ్డి తెలిపారు. తాడిచర్ల-2 ద్వారా సింగరేణికి చాలా లాభం చేకూరుతుందని స్పష్టం చేశారు.

## వరంగల్, ఆదిలాబాద్ ఎయిర్‌పోర్ట్‌లపై బిగ్ అప్‌డేట్

(మొదటి పేజీ తరువాయి)
పెద్దపీట వేస్తున్నట్లు సీఎం రేవంత్ రెడ్డి ప్రత్యేకంగా ప్రస్తావించారు. ఈ రెండు ఎయిర్పోర్టుల నిర్మాణానికి కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు పూర్తి స్థాయిలో సహకరిస్తున్నారని ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. కేంద్ర ప్రభుత్వం నుంచి అవసరమైన అన్ని రకాల అనుమతులు, సహకారం కోసం నిరంతరం చర్చలు జరుపుతున్నామని చెప్పారు. కేవలం అభివృద్ధిని మాత్రమే లక్ష్యంగా పెట్టుకుని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల మధ్య సహకార స్ఫూర్తి కొనసాగుతుందని ఆయన స్పష్టం చేశారు. పార్లమెంట్ సమావేశాల సమయంలో తాను క్రమం తప్పకుండా ఢిల్లీకి వస్తుంటానని, ఆయా సందర్భాల్లో కేంద్ర మంత్రులను కలిసి రాష్ట్ర ప్రాజెక్టులపై చర్చిస్తానని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పునరుద్ఘాటించారు.

## నగరంలోని నిరుపేదలకు గుడ్‌న్యూస్

(మొదటి పేజీ తరువాయి)



కలిసి పథకానికి సంబంధించిన విధివిధానాలను, దరఖాస్తుల ఆహ్వానం, అర్హతలు, టెండర్ల ప్రక్రియ, అమలు విధానం తదితర పూర్తి మార్గదర్శకాలను ప్రకటిస్తామని వివరించారు. 2026-27 ఆర్థిక సంవత్సరంలో క్యూర్ పరిధిలో లక్ష ఇందిరమ్మ ఎల్ఐజీ ఇండ్ల నిర్మాణానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని, తొలి దశలో పైలట్ ప్రాజెక్టుగా ప్రతి నియోజకవర్గానికి కనీసం 500 చొప్పున, ఆయా స్థానిక పరిస్థితులను బట్టి అవసరమైన చోట వెయ్యి వరకు నిర్మిస్తామని మంత్రి పొంగులేటి తెలిపారు. గత ప్రభుత్వం ఎలాంటి ముందుచూపు లేకుండా, హైదరాబాద్ నగరానికి 30 నుంచి 40 కిలోమీటర్ల దూరంలో అక్కడక్కడ డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లను నిర్మించడం వల్ల తమ జీవనోపాధి దెబ్బతింటుందని, ఉద్యోగాలు, ఉపాధి అవకాశాలు కోల్పోతామనే ఆందోళనతో చాలామంది అక్కడ నివసించలేకపోయారని అన్నారు. తమ ప్రభుత్వం మాత్రం పేదల జీవన వాస్తవ పరిస్థితులను అర్థం చేసుకుని, వారు ప్రస్తుతం నివసిస్తున్న ప్రాంతాలకు సమీపంలోనే, వారి ఉపాధి, పిల్లల విద్య, వైద్య సౌకర్యాలు, రవాణా వంటి అంశాలకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా నియోజకవర్గాన్ని యూనిట్‌గా తీసుకుని అత్యంత ముఖ్యమైన ప్రాంతాలలో కోట్ల రూపాయల విలువ చేసే ప్రభుత్వ స్థలాల్లో ఇండ్లను నిర్మిస్తోందని అన్నారు. ఆ స్థలంలో వారికి వాటా ఇస్తూ యాజమాన్య హక్కు కల్పిస్తూ వారి కుటుంబాలకు శాశ్వత ఆర్థిక భద్రతను కల్పిస్తున్నామన్నారు. క్యూర్ పరిధిలో హైదరాబాద్, సైబరాబాద్, మేడ్చల్ మల్కాజ్‌గిరి మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని నియోజకవర్గాలలో స్థలాలను గుర్తించడం జరిగిందని, ఈ స్థలాలను ఇప్పటికే హౌసింగ్ విభాగం పొజిషన్‌లోకి తీసుకుందని తెలిపారు. ఎక్కడ ఎన్ని ఇండ్లు, ఎన్ని అంతస్తులు నిర్మించాలి, ఒక్కో ఫ్లాట్ విస్తీర్ణం, బిల్డింగ్ డిజైన్‌లను సీఎం రేవంత్ రెడ్డి గారితో చర్చించి రెండు, మూడు రోజులలో తుది రూపును ఇస్తామని వెల్లడించారు.

# అశ్వారావుపేటలో 'కుక్కల' రాజ్యం.. అధికారుల నిర్లక్ష్యం!

### ఇన్‌ఛార్జ్‌ల పాలనలో పశువైద్యం.. ప్రశ్నార్థకంగా మారిన ప్రజా ప్రాణాలు!







అశ్వారావుపేట జూలై 15 (నిర్భయ వార్త జిల్లా ప్రతినిధి) అశ్వారావుపేట మున్సిపాలిటీ పరిధిలో వీధి కుక్కలు స్వైరవిహారం చేస్తున్నాయి. పట్టణ వీధుల్లో అడుగు పెట్టాలంటేనే ప్రజలు, ముఖ్యంగా వృద్ధులు, చిన్నపిల్లలు ప్రాణాలు గుప్పిట్లో పెట్టుకుని బతకాల్సిన భయానక పరిస్థితి ఏర్పడింది. సోమవారం నాడు వీధి కుక్కల దాడిలో ఒక్కరోజు దాదాపు ఏడుగురు (7) అమాయకులు తీవ్రంగా గాయపడటం ఇక్కడి తీవ్రతకు అద్దం పడుతోంది. ప్రభుత్వాలు జంతువుల హక్కుల పేరిట "కుక్కలను చంపకూడదు" అని చట్టాలు చేస్తున్నాయే తప్ప, ఆ కుక్కల నుండి సామాన్య ప్రజల ప్రాణాలను కాపాడే కనీస రక్షణ చర్యలను మాత్రం గాలికొది లేశాయి.

**రక్తసిక్తమవుతున్న వీధులు.. నిమ్మకు నీరెత్తిన మున్సిపాలిటీ!**

చట్టాల ప్రకారం వీధి కుక్కలను చంపకూడదన్న నిబంధన ఉన్నప్పుడు, వాటికి కుటుంబ నియంత్రణ ఆపరేషన్లు చేయించడం, రేబిస్ వ్యాధి నిరోధక టీకాలు వేయించడం మున్సిపాలిటీ అధికారుల కనీస బాధ్యత. కానీ, అశ్వారావుపేట మున్సిపాలిటీ అధికారులు మాత్రం ఈ వ్యవహారంలో ఘోరంగా విఫలమయ్యారు. వీధి కుక్కల సంఖ్య నానాటికీ పెరుగుతున్నా, అవి గుంపులు గుంపులుగా చేరి ప్రజలపై దాడులు చేస్తున్నా అధికారులు కంటినిండా నిద్రపోతున్నారా, అమాయకులు ప్రజలను కుక్కల కాట్లకు గురై రక్తసిక్తమై ఆసుపత్రుల పాలైనా మున్సిపాలిటీ యంత్రాంగంలో చలనం లేకపోవడం పట్ల స్థానిక ప్రజలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

**పశువైద్యశాలలో 'ఇన్‌ఛార్జ్'ల భరోసా.. పడకేసిన సేవలు!**

ఇలాంటి విపత్కర పరిస్థితుల్లో కీలక పాత్ర పోషించాల్సిన స్థానిక ప్రభుత్వ పశువైద్యశాల సైతం నాథుడు లేక వెలవెలబోతోంది. అక్కడ శాశ్వత వైద్య అధికారులు లేకపోవడంతో, కేవలం ఇన్‌ఛార్జ్‌లతోనే కాలం వెళ్లదీస్తున్నారు. కుక్కల నియంత్రణకు మున్సిపాలిటీ, పశు వైద్య శాఖల మధ్య సమన్వయం ఉండాలి. కానీ, ఇక్కడ పశువైద్యశాల అధికారుల కొరత వల్ల కుక్కలకు వ్యాక్సినేషన్ ప్రక్రియ పూర్తిగా పడకేసింది.

అటు మున్సిపాలిటీ అధికారులు, ఇటు పశువైద్య శాఖ అధికారుల ఉమ్మడి నిర్లక్ష్యం కారణంగానే నేడు అశ్వారావుపేట ప్రజల ప్రాణాలు నడిరోడ్డుపై ప్రమాదంలో పడ్డాయి. పౌరులకు రాజ్యాంగం కల్పించిన జీవించే హక్కును కాపాడాల్సిన బాధ్యత ప్రభుత్వంపై లేదా అని స్థానికులు ప్రశ్నిస్తున్నారు.

**చట్టప్రకారం అధికారులు చేపట్టాల్సిన చర్యలు**

చట్టాన్ని గౌరవిస్తూనే, కుక్కలకు ఏబీసీ, వీధి కుక్కలను సురక్షితంగా పట్టుకుని, వాటికి సంతానోత్పత్తి జరగకుండా ఆపరేషన్ చేయించాలి. ఆపరేషన్ పూర్తయ్యాక, అవి కోలుకునే వరకు ఉంచి, మళ్లీ ఏ ప్రాంతం నుండి పట్టుకున్నారో అదే ప్రాంతంలో వదిలిపెట్టాలి. యాంటీ-రేబిస్ వ్యాక్సినేషన్ మున్సిపాలిటీ, పశు వైద్య శాఖ సంయుక్తంగా పట్టణంలోని వీధి కుక్కలన్నింటికీ ఉచితంగా రేబిస్ నిరోధక టీకాలు వేయాలి. వ్యాక్సిన్ వేసిన కుక్కలను గుర్తించడానికి వాటి చెవిపై చిన్న మార్క్ చేయాలి. భద్రాచలం రోడ్ లో చికెన్ షాపుల వద్ద విపరీతంగా కుక్కల వీరవిహారం చేస్తూ ఉంటాయి, అంతేకాక హోటళ్లు, చికెన్/మటన్ షాపుల వ్యర్థాలను రోడ్డుపై పడేయడం వల్ల కుక్కలు గుంపులుగా చేరుతున్నాయి. మున్సిపాలిటీ వారు మాంసం దుకాణాల వ్యర్థాలు రోడ్లపై పడకుండా కఠిన నిబంధనలు అమలు చేయాలి. విపరీతంగా కరుస్తూ, పిచ్చిగా ప్రవర్తించే కుక్కలను వెంటనే గుర్తించి, వాటిని మిగతా కుక్కల నుండి, ప్రజల నుండి వేరుగా ఉంచి పరిశీలించాలి. అశ్వారావుపేట మున్సిపాలిటీ పరిధిలో కుక్కల పెంపకదారుడు ఎంతమంది రిజిస్ట్రేషన్ అయ్యాయో అని కూడా అధికారి దగ్గర లెక్కలు ఉన్నాయో కూడా తెలియదు మున్సిపాలిటీలో పెంపుడు కుక్కల రిజిస్ట్రేషన్ ఉ లైసెన్స్, ఇళ్లలో కుక్కలను పెంచుకునే వారు మున్సిపాలిటీలో తప్పనిసరిగా లైసెన్స్ తీసుకోవాలి. ప్రతి ఏటా రేబిన్ వ్యాక్సిన్ వేయించిన సర్టిఫికెట్ చూపిస్తేనే లైసెన్స్ జారీ చేయాలి. వీధి కుక్కలు ఎదురైనప్పుడు భయపడి పరిగెత్తకూడదు (పరిగెడితే అవి వేటాడుతాయి). కుక్కల జోలికి వెళ్లడం, వాటిపై రాళ్లు వేయడం వంటి పనులు చేయకూడదు. ఒకవేళ కుక్క కరిస్తే, తక్షణమే గాయాన్ని ప్రవహించే కొళాయి నీరు, సబ్బుతో 15 నిమిషాల పాటు కడిగి, వెంటనే ప్రభుత్వ ఆసుపత్రికి వెళ్లి ఏఆర్వీ ఇంజక్షన్ తీసుకోవాలి. నాటు వైద్యాలు అస్సలు చేయించుకోకూడదు. అశ్వారావుపేట మున్సిపాలిటీ అధికారులు తక్షణమే స్పందించి, పశువైద్య శాఖ సహాయంతో పట్టణంలో "ఉచిత వీధి కుక్కల వ్యాక్సినేషన్ మరియు కుటుంబ నియంత్రణ క్యాంప్" ఏర్పాటు చేయాల్సిన చట్టపరమైన బాధ్యత ఎంతైనా ఉంది. అధికారులు ఇప్పటికైనా నిద్ర మత్తు వదిలి, ప్రజా రక్షణే ధ్యేయంగా పని చేయాలని అశ్వారావుపేట ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

# అశ్వారావుపేట అంకమ్మ చెరువు చెంత 'అక్రమ' ఆక్వా దందా!

### అధికారుల అండదండలతోనే అనుమతులు లేని చేపల చెరువులు






అశ్వారావుపేట, జూలై 15 (నిర్భయ వార్త జిల్లా ప్రతినిధి )నిబంధనల ప్రకారం చేపల చెరువు తవ్వాలంటే గ్రామ స్థాయి నుంచి జిల్లా కలెక్టర్ వరకు ఎన్నో కఠినమైన వడపోతలు జరగాలి. కానీ, అశ్వారావుపేటలోని ప్రసిద్ధ అంకమ్మ చెరువు (పెద్ద చెరువు) సమీపంలో మాత్రం ఈ చట్టాలు, నిబంధనలు తుంగలో తొక్కుతున్నారు. ఎటువంటి అధికారిక అనుమతులు లేకుండా, నిబంధనలకు విరుద్ధంగా యథేచ్ఛగా చేపల చెరువుల తవ్వకాలు జరుపుతూ, ఆక్వా సాగును సాగిస్తున్నారు. దీనిపై స్థానిక ప్రజలు అధికారుల చుట్టూ కాళ్లరిగేలా తిరుగుతూ, ఎన్నిసార్లు వినతిపత్రాలు సమర్పించినా యంత్రాంగంలో చలనం లేకపోవడం గమనార్హం.

**నిబంధనలు కాగితాలకే పరిమితం!**

సాధారణంగా చేపలు లేదా రొయ్యల చెరువుల అనుమతి కోసం దరఖాస్తు చేసుకున్నప్పుడు, అది కింది స్థాయి నుంచి జిల్లా స్థాయి వరకు కఠినమైన పరిశీలనల అనంతరం ఆమోదం పొందాలి.

గ్రామ స్థాయి,దరఖాస్తు చేసుకోగానే విలేజ్ రెవెన్యూ ఆఫీసర్ (ఎ=ా), పంచాయతీ కార్యదర్శి క్షేత్రస్థాయిలో భూమి రికార్డులను (అడంగల్/పహాణీ) పరిశీలించాలి. గ్రామ పంచాయతీ నోటీస్ బోర్డుపై నోటీసు పెట్టి, స్థానికులకు ఎలాంటి అభ్యంతరాలు లేవని నిర్ధారించాలి. కానీ అంకమ్మ చెరువు వద్ద స్థానికులు లబోదిబోమంటున్నా పట్టించుకున్న నాథుడే లేడు. మండల స్థాయి, తహశీల్దార్, మండల మత్స్యశాఖ అధికారి (ఖీఱూ), మరియు కాలుష్య నియంత్రణ/సబ్-ఇంజనీర్లు సంయుక్తంగా భూమిని తనిఖీ చేయాలి. పక్కనే ఉన్న వ్యవసాయ భూములకు, తాగునీటి వనరులకు మరియు భూగర్భ జలాలకు ఈ చెరువుల వల్ల ఎలాంటి నష్టం వాటిల్లదని తేలితేనే వీరు జిల్లా కమిటీకి 'జాయింట్ రిపోర్ట్' పంపాలి. జిల్లా అధికారులు స్థాయి, జిల్లా కలెక్టర్ చైర్మన్‌గా, జిల్లా మత్స్యశాఖ అధికారి కన్వీనర్‌గా ఉండే జిల్లా స్థాయి కమిటీ (ఘాజ) ఈ నివేదికలను పరిశీలించి, జిల్లా కలెక్టర్ ఆమోదం తెలిపిన తర్వాతే రైతులకు అధికారిక రిజిస్ట్రేషన్ సర్టిఫికేట్ అందాలి. కానీ అంకమ్మ చెరువు( పెద్ద చెరువు) సమీపంలో ఈ ప్రక్రియ ఏదీ జరగకుండానే చెరువులు వెలిశాయంటే అధికారుల నిర్లక్ష్యం ఎంతలా ఉందో అర్థమవుతోంది.

భూముల రకాన్ని బట్టి నిబంధనలు ఇవే.. కానీ ఇక్కడ అన్నీ ఉల్లంఘనలే! ఆక్వా సాగు చేసే భూమి స్వభావాన్ని బట్టి నిబంధనలు పూర్తిగా మారుతాయని అధికారులు చెబుతున్న మాటలు ఇక్కడ క్షేత్రస్థాయిలో ఎక్కడా కనిపించడం లేదు, పట్టాదారు పాస్ బుక్ ఉన్న యజమాని లేదా కనీసం 5 ఏళ్ల పాటు రిజిస్టర్డ్ లీజు అగ్రిమెంట్ ఉన్నవారే దరఖాస్తు చేయాలి. పచ్చని పంటలు పండే భూముల్లో కాకుండా, తక్కువ ఉత్పాదకత ఉన్న చవుడు లేదా పల్లపు భూములకు మాత్రమే ప్రాధాన్యత ఇవ్వాలి. కానీ ఇక్కడ సారవంతమైన భూములు సైతం కలుషితమవుతున్నాయి. 1/70 చట్టం ప్రకారం ఏజెన్సీ ప్రాంతాలలో గిరిజనులు మాత్రమే ఆక్వా సాగుకు అర్హులు, గిరిజనేతరులకు లీజుకు ఇవ్వడం నిషిద్ధం. ఐటీడీఏ ప్రాజెక్ట్ ఆఫీసర్ మరియు స్థానిక గ్రామ సభ నుంచి 'చీూజ' తప్పనిసరి. మరి అంకమ్మ చెరువు పరిసరాల్లో ఈ చట్టం సక్రమంగా అమలువుతుందా అన్నది అనుమానమే.

ప్రభుత్వ అసైన్డ్ భూములు, పేదలకు కేటాయించిన అసైన్డ్ భూములను ఇతరులకు లీజుకు ఇవ్వడం ప్రకారం నేరం. అసలు లీగల్ వారసుడు మాత్రమే స్వయంగా సాగు చేసుకోవాలి, దానికి జిల్లా కలెక్టర్ నుంచి ప్రత్యేకంగా 'భూ వినియోగ మార్పిడి' మినహాయింపు అనుమతి ఉండాలి. ఆక్వా సాగు చేయాలనుకునే రైతులు పట్టాదారు పాస్ బుక్, విలేజ్ మ్యాప్, ఎఫ్ఎంబీ (ఖీవీదీ) స్కెచ్, పొరుగు రైతుల ఎన్ఓసీ (చీూజ) మరియు వాల్టా (ఔూుూూ) చట్టం కింద అఫిడవిట్‌లతో కూడిన దరఖాస్తును మీసేవ లేదా ఆన్‌లైన్ ద్వారా సమర్పించాలి. అనుమతులు లేకుండా నిబంధనలకు విరుద్ధంగా చెరువులు తవ్వితే భారీ జరిమానాలతో పాటు, చెరువులను పూడ్చివేస్తామని అధికారులు కాగితాల్లో హెచ్చరిస్తున్నా, అశ్వారావుపేట అంకమ్మ చెరువు వద్ద మాత్రం చర్యలు శూన్యం.

**కలెక్టర్ గారైనా స్పందిస్తారాఅశ్వారావుపేట,**

అంకమ్మ చెరువు పరిసరాల్లో వెలుస్తున్న అక్రమ చేపల చెరువుల వల్ల స్థానిక తాగునీటి వనరులు, పక్కనే ఉన్న వ్యవసాయ భూములు మురుగునీటితో కలుషితమైపోయే ప్రమాదం ఉందని రైతులు, ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. అధికారులకు వినతిపత్రాలు ఇచ్చి విసిగిపోయామని, కింది స్థాయి అధికారులు మామూళ్ల మత్తులో జోగుతున్నారని స్థానికులు బహిరంగంగానే విమర్శిస్తున్నారు.

జిల్లా కలెక్టర్ గారే ఈ అక్రమ ఆక్వా దందాపై ప్రత్యేక దృష్టి సారించి, తక్షణమే విచారణ జరిపి, అనుమతులు లేని అక్రమ చెరువులను పూడ్చివేయించాలని, నిబంధనలు ఉల్లంఘించిన వారిపై భారీ జరిమానాలు విధించాలని

ఊట్లపల్లి,కేశప్పగూడెం అశ్వారావుపేట ప్రజలు డిమాండ్ చేస్తున్నారు .

# ఆన్‌లైన్ కోర్సులు పూర్తి చేసిన రఘురామరెడ్డికి ప్రపంచ రికార్డు

### అభినందించిన ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి

హబ్సిగూడ నిర్భయవార్త ప్రతినిధి: హైదరాబాద్‌లోని హబ్సిగూడకు చెందిన 80 ఏళ్ల వృద్ధుడు నంద్యాల రఘురామరెడ్డి అరుదైన ఘనతను సొంతం చేసుకున్నారు. పదవీ విరమణ అనంతరం కూడా నేర్చుకోవాలనే తపనను కొనసాగిస్తూ ఆయన మొత్తం 900 ఆన్‌లైన్ కోర్సులను విజయవంతంగా పూర్తి చేసి విశేష ప్రతిభ కనబరిచారు. ఈ అసాధారణ విజయానికి గుర్తింపుగా ఆయన పేరు బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్స్‌లో నమోదైంది. ఈ సందర్భంగా ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి రఘురామరెడ్డిని అభినందించారు. ఆయన మాట్లాడుతూ, "వయస్సు అనేది విద్యాభ్యాసానికి ఏమాత్రం అడ్డంకి కాదని రఘురామరెడ్డి తన కృషితో నిరూపించారు. జీవితాంతం కొత్త విషయాలను నేర్చుకోవాలనే సంకల్పంతో ఆయన సాధించిన ఈ ఘనత యువతతో పాటు అన్ని వయస్సుల వారికి స్ఫూర్తిదాయకం" అని అన్నారు. ఈ కార్యక్రమంలో హబ్సిగూడ మాజీ కౌన్సిలర్ బొమ్మగౌని కైలాసపతి గౌడ్, హబ్సిగూడ డివిజన్‌కు చెందిన కాలనీ అధ్యక్షులు, కార్యదర్శులు, స్థానిక ప్రజాప్రతినిధులు, ప్రముఖులు పాల్గొని రఘురామరెడ్డికి శుభాకాంక్షలు తెలిపారు.



# మరోసారి సర్వసభ సమావేశం నిర్వహించాలి

### – గుమ్మడిదల మున్సిపల్ కమిషనర్‌కు మెజారిటీ వార్డు సభ్యుల వినతి



జులై 14 నిర్భయవార్త, జిల్లా ప్రతినిధి:గుమ్మడిదల మున్సిపాలిటీలో ఈ నెల 10న నిర్వహించిన సర్వసభ సమావేశాన్ని మరోసారి నిర్వహించాలని మెజారిటీ వార్డు సభ్యులు మున్సిపల్ కమిషనర్ దశరథకు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, జులై 10న జరిగిన సర్వసభ సమావేశంలో పూర్తి మెజారిటీ సభ్యులు హాజరుకాకుండానే ఒకటి బై మూడవ వంతు సభ్యులతో పలు తీర్మానాలు ఆమోదించారని పేర్కొన్నారు. ఆ తీర్మానాలకు సంబంధించిన పూర్తి వివరాలను అన్ని వార్డు సభ్యులకు తెలియజేస్తూ, నిబంధనలకు అనుగుణంగా మరోసారి సర్వసభ సమావేశాన్ని ఏర్పాటు చేయాలని కమిషనర్‌ను కోరారు. ఈ కార్యక్రమంలో వార్డు కౌన్సిలర్లు నరేందర్ రెడ్డి, రాజశేఖర్, మురళి, చక్రపాణి, రాజిరెడ్డి, సంజీవరెడ్డి, జైపాల్ రెడ్డి, కిషన్, విజయలక్ష్మి, సోనీ, వరలక్ష్మి, నిర్మల తదితరులు పాల్గొన్నారు.

# ఎస్ఐఆర్ లో స్వీకరించిన ఫారాలను నిర్ణీత గడువులోగా డిజిటైజేషన్ చేయాలి

### ఓటర్లు ఎన్యుమరేషన్ ఫామ్ లను సకాలంలో బీఎల్ఓ లకు అందజేయాలి

### ఎస్ఐఆర్ ప్రక్రియను క్షేత్రస్థాయిలో ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్




ఖమ్మం, జూలై 14 నిర్భయవార్త రిపోర్టర్. ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ఐఆర్) ప్రక్రియను ఎన్నికల సంఘం నిర్దేశించిన మార్గదర్శకాల మేరకు ఓటర్లకు పంపిణీ చేసిన ఎన్యుమరేషన్ ఫారాలను సకాలంలో తిరిగి స్వీకరించి, నిర్ణీత గడువులోగా వాటి డిజిటలైజేషన్ ప్రక్రియను పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ అన్నారు. మంగళవారం పాలేరు నియోజకవర్గంలోని కూసుమంచి మండల కేంద్రంలో శివాలయం వీధిలో బూత్ స్థాయి అధికారులు (బీఎల్ఓలు) నిర్వహిస్తున్న ఇంటింటి సర్వేను జిల్లా కలెక్టర్ పరిశీలించారు. బూత్ స్థాయిలో ఫారాల పంపిణీ, స్వీకరణ, డేటా ఎంట్రీ, డిజిటలైజేషన్ పనుల పురోగతిని తనిఖీ చేసి అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ మాట్లాడుతూ, ఫారాలు పంపిణీ చేయడమే కాకుండా వాటిని పూర్తిగా పూరింపజేసి తిరిగి స్వీకరించడంపై ప్రత్యేక దృష్టి పెట్టాలని సూచించారు. ఒక్కో ఫారం డేటా ఎంట్రీకి ఎక్కువ సమయం పడుతున్న ప్రాంతాల్లో అవసరమైన అదనపు సిబ్బందిని వినియోగించి పెండింగ్ తగ్గించాలని అన్నారు. ప్రతి ఇంటిని సందర్శిస్తూ అర్హులైన ప్రతి ఓటరిని గుర్తించి, ఒక కుటుంబంలో ఒకరి మ్యాపింగ్ పూర్తయితే మిగిలిన అర్హులైన సభ్యులందరికీ కూడా మ్యాపింగ్ జరిగేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఇతర ప్రాంతాలకు శాశ్వతంగా మారిన ఓటర్లు, మరణించిన ఓటర్ల వివరాలను నిబంధనల ప్రకారం నమోదు చేసి తగిన ఫాలోఅప్ చర్యలు చేపట్టాలని తెలిపారు. మహిళలు, వృద్ధులు, దివ్యాంగులు తదితర వర్గాల ఓటర్లకు బీఎల్ఓలు అవసరమైన సహకారం అందించి ఫారాలు సకాలంలో పూర్తి అయ్యేలా చూడాలని ఆదేశించారు. ఎస్ఐఆర్ కార్యక్రమాన్ని ప్రజల భాగస్వామ్యంతో విజయవంతం చేయాలంటే స్థానిక ప్రజాప్రతినిధులు, అన్ని రాజకీయ పార్టీల ప్రతినిధులు, బీఎల్ఏలు, వాలంటీర్ల సహకారాన్ని వినియోగించుకోవాలని అధికారులకు సూచించారు. ఎన్యుమరేషన్ పత్రాలలో ఎలాంటి పొరపాట్లు లేకుండా పూర్తి చేయించేందుకు ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా వ్యవహరించాలని తెలిపారు. ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ ప్రజాస్వామ్య వ్యవస్థకు అత్యంత కీలకమైన ప్రక్రియ అని పేర్కొన్నారు, బీఎల్ఓలు తమ పోలింగ్ కేంద్రాల పరిధిలోని ప్రతి ఇంటిని సందర్శించి వంద శాతం ఫారాల పంపిణీ, సేకరణ పూర్తి చేయాలని, ఈఆర్ఓలు, ఏఈఆర్ఓలు, సూపర్వైజర్లు ప్రతిరోజూ బీఎల్ఓల పనితీరును సమీక్షిస్తూ అవసరమైన మార్గనిర్దేశం చేయాలని సూచించారు. ఈ నెల 24వ తేదీలోగా డిజిటలైజేషన్ ప్రక్రియను పూర్తి చేయాల్సి ఉన్నందున, సంబంధిత అధికారులు క్షేత్రస్థాయిలో సమన్వయంతో పనిచేసి జిల్లాలో ఎస్ఐఆర్ ప్రక్రియను విజయవంతం చేయాలని కలెక్టర్ తెలిపారు.

# కరోనా సమయంలో నిలిపివేసిన రైళ్లను పున: ప్రారంభించాలి.

### డిఆర్ఎం ను కోరిన కారేపల్లి స్థానికులు.

సింగరేణి జులై 14 నిర్భయవార్త రిపోర్టర్. కారేపల్లి రైల్వే జంక్షన్ స్టేషన్‌లో దక్షిణ మధ్య రైల్వే డి.ఆర్.ఎం వేణుగోపాల్ ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా స్టేషన్‌లోని ప్రయాణికుల సౌకర్యాలు, నిర్వహణ తీరును పరిశీలించి, ప్రయాణికులు ఎదుర్కొంటున్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. సేవలను మరింత మెరుగుపరచాలని సంబంధిత సిబ్బందికి పలు సూచనలు చేశారు. అనంతరం స్టేషన్‌లో కొనసాగుతున్న రెండో రైల్వే లైన్ నిర్మాణ పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా స్థానిక గ్రామస్తులు డోర్నకల్, భద్రాద్రి కొత్తగూడెం మధ్య కరోనా సమయంలో నిలిపివేసిన పలు రైళ్లను తిరిగి ప్రారంభించాలని డీఆర్ఎంకు విజ్ఞప్తి చేశారు. దీనిపై స్పందించిన డాక్టర్ గోపాలకృష్ణ, సమస్యను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి, సాధ్యమైన పరిష్కారం కోసం కృషి చేస్తామని హామీ ఇచ్చారు.



# సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు..



భద్రాచలం జులై 14 నిరపయ్య వార్త ప్రతినిధి. భద్రాచలం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పేద ప్రజలకు అండగా నిలుస్తూ అందిస్తున్న ముఖ్యమంత్రి సహాయ నిధి (సీఎం రిలీఫ్ ఫండ్) ద్వారా మంజూరైన ఆర్థిక సహాయ చెక్కులను స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు లబ్ధిదారులకు అందజేశారు. సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, ఆపదలో ఉన్న పేద కుటుంబాలకు సీఎం రిలీఫ్ ఫండ్ ఎంతో ఊరటనిస్తోందని, ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి నాయకత్వంలో ప్రజా సంక్షేమానికి ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తోందన్నారు. అర్హులైన ప్రతి బాధిత కుటుంబానికి ప్రభుత్వం అండగా నిలుస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో లబ్ధిదారులకు అందజేసిన చెక్కుల వివరాలు: -1. పానుగంటి అనసూయ -- ?45,000వెంకటాపురం మండలం ఏకన గూడెం గ్రామంలబ్ధిదారులు తమకు ఆర్థిక సహాయం అందించిన రాష్ట్ర ప్రభుత్వం, ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి కి ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు కి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఆదివాసీలు సాగు చేస్తున్న భూములు జోలికి వస్తే సహించేది లేదు ఫారెస్ట్ అధికారులకు హెచ్చరిక.

**టిఏజిఎస్ రాష్ట్ర అధ్యక్షులు మిడియం బాబురావు.**



దుమ్ముగూడెం జులై 14 నిర్భయవార్త ప్రతినిధి దుమ్ముగూడెం మండలం పెద్దబండిరేవు గ్రామంలో గత అనేక సంవత్సరాల నుండి సాగు చేస్తున్న పోడు సాగుదారులపై ఫారెస్ట్ వేధింపులు ఆపాలని వారు సాగు చేస్తున్న భూములలో విత్తనాలు వేసి న మాజీ ఎంపీ మిడియం బాబురావు సాగు భూములు జోలికి వస్తే సహించేది లేదని ఈ సందర్భంగా ఫారెస్ట్ అధికారులకు హెచ్చరిక చేశారు. అటవీ హక్కుల గుర్తింపు చట్టం ప్రకారం ప్రతి గిరిజన కుటుంబానికి పది ఎకరాలు భూమి ఇవ్వాలని చట్టం చెబుతున్నప్పటికీ ప్రభుత్వం ఫారెస్ట్ అధికారులు ఇట్లాంటి వేధింపులు మానుకోకపోతే ఊరుకునేది లేదన్నారు అదేవిధంగా చర్ల మండలం సంబంధించిన కొండివాయి క్రమ ఆదివాసీలు కూడా అనేక సంవత్సరాల నుండి సాగు చేస్తున్నారని వీరందరికీ అటవీ హక్కుల గుర్తించటం 2006 ప్రకారం హక్కు పత్రాలు ఇవ్వాలని ప్రభుత్వాన్ని అరెస్టు అధికారులను డిమాండ్ చేశారు భవిష్యత్తులో తెలంగాణ ఆదివాసి గిరిజన సంఘం ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన పోరాటం చేపడుతావని హెచ్చరిక చేశారు

# ఓటర్లు నమోదు ప్రక్రియ గడువు దగ్గర పడుతుంది.

భద్రాచలం జులై 14 నిర్భయ వార్త ప్రతినిధి. మణుగూరు. న్యూస్ భారత ఎన్నికల సంఘం ఓటర్ల జాబితా పారదర్శకత కోసం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (SIR - Special Intensive Revision) ప్రక్రియ ఓటర్ల



నమోదు గడువు దగ్గర పడుతున్నందున సంబంధిత బి ఎల్ వో లు, సూపర్వైజర్లు నమోదు ప్రక్రియ వేగవంతం చేయాలని 110-( ఎస్ టి) పినపాక నియోజకవర్గం ఈ ఆర్ ఓ మరియు ఐటీడీఏ పీవో బి.రాహుల్ ఓటర్లకు సూచించారు. మంగళవారం మణుగూరు తాసిల్దార్ కార్యాలయంలో ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ ఎస్ ఐ ఆర్ ప్రక్రియలో భాగంగా మండలాల వారీగా ఓటరు నమోదు తీరును పరిశీలించి సంబంధిత రెవెన్యూ సిబ్బందితో ఆయన ప్రత్యేక సమావేశం నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ సర్ ప్రక్రియ అంటే కేవలం ఓటర్ల జాబితా సవరణ మాత్రమే అని, అర్హులైన ప్రతి ఒక్కరికి ఓటు హక్కు కల్పించడానికి జాబితాలోని తప్పులను సరిదిద్దడం దీని ముఖ్య ఉద్దేశం అని, బిఎల్వోలు సూపర్వైజర్లు ఓటర్లకు ఎన్యుమరేషన్ ఫారాలను అందించేటప్పుడు వారికి అవగాహన కల్పించాలని, సంబంధిత ఓటర్లు కుటుంబంలోని అర్హులైన ప్రతి ఒక్కరి పూర్తిస్థాయి వివరాలు ఎన్యుమరేషన్ ఫారంలో నమోదు చేయించి తిరిగి బిఎల్ఓలకి అందించినప్పుడు తప్పనిసరిగా ఓటర్లకు రసీదు ఇవ్వాలని అన్నారు. సంబంధిత ఓటర్లు సర్ ఓటర్ జాబిత ప్రక్రియలో ఓటు నమోదు చేయించుకోవడానికి ఎటువంటి అనుమానాలు, భయాందోళనలు పెట్టుకోవద్దని, ఈ సర్వే ద్వారా మరణించిన వారి పేర్లు వేరే ప్రాంతాలకు వలస వెళ్లిన వారి వివరాలు ఒకే వ్యక్తికి రెండు చోట్ల ఉన్న డూప్లికేట్ ఓట్లను తొలగించడం కోసమేనని, ఇది కేవలం ఓట్ల సవరణ ప్రక్రియ మాత్రమేనని, అర్హులైన వారి ఓట్లను ఎలాంటి నోటీసులు లేకుండా తొలగించబోరని ఓటర్లకు సంబంధింత బిఎల్వోలు తెలియజేయాలన్నారు.

# ప్రీ-ప్రైమరీ ఇన్‌స్ట్రక్టర్లకు నియామక పత్రాలు అందజేసిన ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్.

సింగరేణి జూలై 14 నిర్భయవార్త రిపోర్టర్. వైరా నియోజకవర్గంలోని ప్రభుత్వ పాఠశాలల్లో ప్రీ-ప్రైమరీ ఇన్‌స్ట్రక్టర్లుగా నియమితులైన అభ్యర్థులకు నియామక పత్రాలను వైరా నియోజకవర్గ శాసనసభ్యులు మాలోత్ రాందాస్ నాయక్ అందజేశారు. సింగరేణి మండల పరిధిలోనే విశ్వనాథపల్లి, పేరేపల్లి, టేకులగూడెం గ్రామాల పాఠశాలలో సంబంధించిన పోస్టులకు ఎంపికైన వారిని ఎంఈఓ జయరాజ్ తో కలిసి నియామక పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్ మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రభుత్వ విద్యా వ్యవస్థను మరింత బలోపేతం చేయడమే లక్ష్యంగా ముఖ్యమంత్రి



ఎనుముల రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి శ్రీ భట్టి విక్రమార్క మల్లు నాయకత్వంలో విద్యా రంగానికి ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని తెలిపారు. చిన్నారులకు నాణ్యమైన విద్యను చిన్న వయస్సు నుంచే అందించేందుకు ప్రభుత్వ పాఠశాలల్లో ప్రీ-ప్రైమరీ విద్యను సమర్థవంతంగా అమలు చేస్తున్నట్లు పేర్కొన్నారు. ప్రీ-ప్రైమరీ ఇన్‌స్ట్రక్టర్ల నియామకం ద్వారా చిన్నారుల్లో విద్యాపట్ల ఆసక్తి పెంపొందడంతో పాటు వారి మానసిక, సామాజిక, భావోద్వేగ శారీరక వికాసానికి బలమైన పునాది ఏర్పడుతుందని అన్నారు. నియామక పత్రాలు అందుకున్న అభ్యర్థులు తమ బాధ్యతలను అంకితభావంతో నిర్వర్తిస్తూ విద్యార్థుల భవిష్యత్ నిర్మాణంలో కీలక పాత్ర పోషించాలని సూచించారు. తెలంగాణ ప్రభుత్వం విద్యా రంగ అభివృద్ధికి ప్రత్యేక దృష్టి సారించి ప్రభుత్వ పాఠశాలల్లో ఆధునిక సౌకర్యాలు, మెరుగైన మౌలిక వసతులు కల్పిస్తోందని తెలిపారు. ప్రభుత్వ విద్యను మరింత నాణ్యమైనదిగా తీర్చిదిద్దుతూ తెలంగాణను విద్యా రంగంలో దేశానికి ఆదర్శంగా నిలపడానికి ప్రభుత్వం కృషి చేస్తోందని పేర్కొన్నారు.

# నిరుద్యోగ గిరిజన యువతీ యువకులు వరల్డ్ యూత్ స్కిల్ డే లో పాల్గొనండి

**ఐటీడీఏ పిఓ బి రాహుల్..**

భద్రాచలం జూలై 14 నిర్భయ వార్త ప్రతినిధిసమీకృత గిరిజనాభివృద్ధి సంస్థ (ఐటీడీఏ), భద్రాచలం ఆధ్వర్యంలో వరల్డ్ యూత్ స్కిల్ డే సందర్భంగా నైపుణ్యాభివృద్ధి శిక్షణ కార్యక్రమాలు మరియు ఉపాధి అవకాశాలపై



యువతకు అవగాహన సదస్సు మరియు ధరఖాస్తులు స్వీకరించడం జరుగుతుందని అందుకు అర్హులైన గిరిజన యువతీ యువకులు ఈ సదస్సులో పాల్గొని తమ పేర్లను నమోదు చేసుకొని, ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోగలరని ఐ.టి.డి.ఎ. భద్రాచలం ప్రాజెక్ట్ అధికారి బి.రాహుల్ ఐ.ఏ.యస్ మంగళవారం నాడు ఒక ప్రకటనలో తెలిపారు.

ఉచిత శిక్షణ కార్యక్రమాల వివరాలు

వై టి సి భద్రాచలం

1) జూనియర్ సాఫ్ట్వేర్ డెవలపర్- పురుషులు/ మహిళలు, వయస్సు 18 నుండి 30 సంవత్సరాల లోపు, 94 రోజులు శిక్షణ.

2) బ్యూటీ తెరపిస్ట్- మహిళలు, వయస్సు 18 నుండి 35 సంవత్సరాల లోపు, 108 రోజులు శిక్షణ.

3) వేర్ హౌస్ సూపర్వైజర్- పురుషులు/ మహిళలు, వయస్సు 18 నుండి 30 సంవత్సరాల లోపు, 178 రోజులు శిక్షణ.

4) గెస్ట్ సర్వీస్ ఎగ్జిక్యూటివ్- పురుషులు/ మహిళలు, వయస్సు 18 నుండి 30 సంవత్సరాల లోపు, 113 రోజులు శిక్షణ.

5) కంప్యూటర్ హార్డ్వేర్ టెక్నీషియన్- పురుషులు/ మహిళలు, వయస్సు 18 నుండి 30 సంవత్సరాల లోపు, 108 రోజులు శిక్షణ.

వై టి సి ఇల్లందు

6) మల్టీ స్కిల్ టెక్నీషియన్ ( ఎలక్ట్రికల్)- పురుషులు/ మహిళలు, వయసు 18 నుండి 35 సంవత్సరాల లోపు, 94 రోజుల శిక్షణ.

7) జనరల్ డ్యూటీ అసిస్టెంట్- మహిళలు, వయసు 18 నుండి 35 సంవత్సరాల లోపు, 94 రోజుల శిక్షణ.

8) సోలార్ పంప్ టెక్నీషియన్- పురుషులు, వయస్సు 18 నుండి 35 సంవత్సరాల లోపు, 89 రోజుల శిక్షణ.

9) మైక్రో ఇరిగేషన్ టెక్నీషియన్- పురుషులు/ మహిళలు, వయసు 18 నుండి 35 సంవత్సరాల లోపు 89 రోజుల శిక్షణ.

అశ్వరావుపేట గిరిజన భవనము

10) బ్యూటీ తెరపిస్ట్- మహిళలు వయస్సు 18 నుండి 35 సంవత్సరాల లోపు 108 రోజుల శిక్షణ.

11) బ్రైడల్ ఫ్యాషన్ అండ్ పోర్ట్ఫోలియో మేకప్ ఆర్టిస్ట్- మహిళలు, వయస్సు 18 నుండి 35 సంవత్సరాల లోపు, 122 రోజుల శిక్షణ.

12) డొమెస్టిక్ డాటా ఎంట్రీ ఆపరేటర్- పురుషులు/ మహిళలు, వయసు 18 నుండి 30 సంవత్సరాల లోపు, 98 రోజుల శిక్షణ. మూడువైటీసీలలో శిక్షణ తీసుకునే యువతి యువకులకు శిక్షణ సమయంలో ఉచిత భోజనం, వసతి, యూనిఫాం, స్టడీ మెటీరియల్ మరియు శిక్షణ తదనంతరం సర్టిఫికేట్ కల్పించబడును. అర్హత గల వారు ఆధార్ కార్డ్, కులం, పాస్ ఫోటో, స్టడీ పత్రాలతో ఈనెల 15వ తేదీ బుధవారంనాడు ఉదయం 09.00 గం.లకు ఐ.టి.డి.ఎ. భద్రాచలం గిరిజన భవనం నందు దరఖాస్తు చేసుకోగలరని కోరుతూ పూర్తి సమాచారం కొరకు 7993102529 ఫోన్ నెంబర్ కు సంప్రదించగలరని ఆయన కోరారు..

# తాగునీటి సమస్యను తీర్చిన కాఫేడు సంస్థ

**బాలవికాస్ కాఫేడు సంస్థల సహకారంతో నూతన బోర్‌వెల్స్ ప్రారంభం**

**కాపెడ్ సంస్థ డైరెక్టర్ బ్రదర్ కె లూర్దు రాజు**

ములుగు జూలై 14 (నిర్భయ వార్త జిల్లా ప్రతినిధి)ములుగు జిల్లా వెంకటాపురం మండలంలో గ్రామీణ ప్రాంతాల్లో తాగునీటి సమస్యను పరిష్కరించాలనే లక్ష్యంతో బాలవికాస్ సంస్థ కాపెడ్ సంస్థల సంయుక్త సహకారంతో వెంకటాపురం మండలంలోని ముత్తారం గ్రామం , సూరవీడు కాలనీలో నూతన బోర్‌వెల్స్ ఏర్పాటు చేసి సర్పంచ్ లు ఇర్ప మురళి,పూజారి ఆదిలక్ష్మి వారి చేతుల మీదుగా ప్రారంభించారు. బాలవికాస్ సంస్థ తరఫున ప్రశాంత్ కాపెడ్ సంస్థ తరఫున డైరెక్టర్ బ్రదర్ కె. లూర్దు రాజు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ



సందర్భంగా ముఖ్య అతిథులు మాట్లాడుతూ, గ్రామీణ ప్రాంతాల్లో ముఖ్యంగా కరువు పరిస్థితుల్లో స్వచ్ఛమైన తాగునీరు ప్రతి కుటుంబానికి అందుబాటులో ఉండటం అత్యంత అవసరమని పేర్కొన్నారు. ప్రజల అవసరాలను దృష్టిలో ఉంచుకొని బాలవికాస్ సంస్థ సహకారంతో ఈ బోర్‌వెల్స్ ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. గ్రామ ప్రజలు ఈ బోర్‌వెల్స్‌ను తమ సొంత ఆస్తిగా భావించి, వాటిని జాగ్రత్తగా వినియోగించుకోవడంతో పాటు భవిష్యత్ తరాలకు ఉపయోగపడేలా సంరక్షించాలని సూచించారు. ముత్తారం గ్రామం , సూరవీడు కాలనీ ప్రజలు ఈ బోర్‌వెల్స్ ఏర్పాటు చేయడం వల్ల తమ తాగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం లభిస్తుందని హర్షం వ్యక్తం చేశారు. ఈ క్లిష్టమైన కరువు సమయంలో తమ గ్రామాలకు తాగునీటి సౌకర్యం కల్పించిన బాలవికాస్ సంస్థ, క్యాఫెడ్ సంస్థలకు గ్రామ ప్రజలు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. గ్రామీణ ప్రజల సంక్షేమం, తాగునీటి భద్రత మరియు సమాజాభివృద్ధి కోసం ఇలాంటి సేవా కార్యక్రమాలు భవిష్యత్తులో కూడా కొనసాగాలని గ్రామస్తులు ఆకాంక్షించారు. ఈ ప్రారంభోత్సవ కార్యక్రమంలో ముత్తారం గ్రామ సర్పంచ్, పూజారి ఆదిలక్ష్మి,కార్యదర్శి, సూరవీడు కాలనీ గ్రామ సర్పంచ్, ఇర్ప మురళి ఉపసర్పంచ్ కోర్స మురళి, గ్రామ కార్యదర్శి, ప్రజాప్రతినిధులు, గ్రామ పెద్దలు స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

# బి.ఎల్.ఓల కి సహకారం అందించని బి.ఎల్.ఏలు

**అర్హులైన ప్రతి ఓటర్ ని గుర్తించి మ్యాపింగ్ చేస్తున్న బిఎల్ఓ లు.**



సింగరేణి జులై 14 నిర్భయవార్త రిపోర్టర్. ఖమ్మం జిల్లా, సింగరేణి మండల కేంద్రంలో ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ ఎస్ ఐ ఆర్ ప్రక్రియను ఎన్నికల సంఘం నిర్దేశించిన మార్గదర్శకాలు మేరకు ఓటర్లకు పంపిణీ చేసిన ఎనుమరేషన్ ఫారాలను వీధిలో బూత్ స్థాయి అధికారులు బిఎల్ఓ లు నిర్వహిస్తున్న ఇంటింటి సర్వే ని సమగ్రంగా నిర్వహిస్తూ బి ఎల్ ఏ లు బిఎల్ఓ కి సహకారం అందించడం లో నిర్లక్ష్యంగా ఉండడంతోనే ఓటర్ల డేటా ఎంట్రీ సమయం పడుతుంది. బిఎల్ఓ లు పోలింగ్ కేంద్రాల పరిధిలోని ప్రతి ఇంటిని సందర్శించి ఫారాలు పంపిణీ, సేకరణ చేస్తున్నారు. ప్రతి పౌరుడు ఓటు హక్కు కల్పించాలని లక్ష్యంతో ఓటర్ల జాబితా సవరణ ప్రక్రియను బిఎల్వోలు సమగ్రంగా నిర్వహించడంలో సందేహం లేదు. కొంతమంది ఫారాలు నింపడంలో, గ్రామంలో లేకపోవడం, 2002 లిస్టులో లేకపోవడంతో ఇబ్బందులు పడుతున్నారు. బి ఎల్ ఏ ల సహకారం ఉంటే ప్రతి పౌరుడు ఓటు హక్కు పొందే అవకాశం ఉందని మండలంలో చర్చ మొదలైంది. బి ఎల్ ఏ లు వారి బాస్ ల వద్ద పేరు పొందేందుకే నామ్ కే వాస్తుగా ఎస్ ఐ ఆర్ ప్రక్రియలో పాల్గొంటున్నట్లు, మండలంలో ప్రజల మధ్య చర్చ కొనసాగుతుంది. గడువు దగ్గర పడడంతో ఓటర్లు బి ఎల్ వోల చుట్టూ తిరిగి ఇబ్బందులు పడుతున్నారు.

# పెయింటింగ్ మండల యూనియన్ కమిటీ ఏర్పాటు




జులై 14 నిర్భయ వార్త,జిల్లా ప్రతినిధి: గుమ్మడిదల మండలం పెయింటింగ్ యూనియన్ అసోసియేషన్ మండల కమిటీ మంగళవారం నాడు మండల పెయింటింగ్ అసోసియేషన్ కమిటీ నూతనంగా ఏర్పాటు చేయడం జరిగింది అధ్యక్షుడిగా జి కృష్ణ వంశీ, ఉపాధ్యక్షులుగా ఆర్ సంతోష్, ప్రధాన కార్యదర్శి కే సురేష్, క్యాషియర్ గా సాయికుమార్, కమిటీ సభ్యులుగా వెంకటస్వామి, వెంకట్, జి మల్లేష్, శివ, పవన్ రాము తదిరులు పాల్గొన్నారు.

# విశ్వహిందూ పరిషత్ ప్రఖండ ఆధ్వర్యంలో ఆర్థిక సహాయం.




చర్ల జులై 14 వార్త నిర్భయ వార్త ప్రతినిధి. మంగళవారం విశ్వహిందూ పరిషత్ ప్రఖండ ఆధ్వర్యంలో చర్ల మండలం బక్కచింతలపాడు గ్రామానికి చెందిన మడకం హిడమయ్య అనే వ్యక్తి కి దురదృష్టవశాత్తు పాల్వంచ గృహ నిర్మాణ పనులకై వెళ్ళగా అక్కడ కరెంటు షార్ట్ సర్క్యూట్ అవ్వడంతో తన రెండు కాళ్లు పూర్తిగా కాలిపోవడం జరిగింది మరియు తన రెండు చేతులు కూడా పనిచేయని పరిస్థితి మరి ఆ కుటుంబానికి చేదోడు వాదోడుగా ఏదో ఒక సాయం చేద్దామని విశ్వహిందూ పరిషత్ ప్రఖండ సహాయం చేద్దామని నిర్ణయం, దాతల సహకారంతో ఈరోజు సుమారు 20 వేల రూపాయల రైస్ నిత్యవసర వస్తువులు కూరగాయలు పళ్ళు మరియు బట్టలు అందించడం జరిగింది . మరి ఈ కార్యక్రమానికి సహకరించిన దాతలు విశ్వహిందూ పరిషత్ ప్రఖండ శివరాజు కిషోర్, ఇరస వడ్ల రాము, మీసాల శ్రీనివాస్, శ్రీవాణి విద్యానికేతన్ పద్మజా మేడం, సీసీ కెమెరా శ్రీకర్, నవీన్ ఫ్యాన్సీ, ఎలక్ట్రికల్ షాప్ వెంకటరావు, గాదం శెట్టి దీప్, తోటపల్లి వంశీ, ఆశపు సాయి, పెద్దాడ సాయి, అలవాల మురళి, చింతలపూడి అశోక్. తదితరులు పాల్గొన్నారు.

# అమావాస్య అన్నవితరణ 150 మందికి అన్నదానం.

నందిగామ, నిర్భయవార్త జిల్లా ప్రతినిధి:.అంబారుపేట శ్రీ సద్గురు బోధానంద స్వామి చారిటబుల్ ట్రస్ట్ సహకారంతో నందిగామ రథం సెంటర్‌లో మంగళవారం నిర్వహించిన అమావాస్య అన్నవితరణ కార్యక్రమంలో సుమారు 150 మంది పాదచారులు, హమాలీలు, బాటసారులు, మహిళలకు అన్నదానం చేశారు. ఈ సందర్భంగా కార్యక్రమ నిర్వాహకులు పారేపల్లి సాయిబాబు మాట్లాడుతూ అమావాస్య రోజున అన్నదానం చేయడం హిందూ సంప్రదాయంలోవిశిష్టమైనదని, పూర్వీకులనుస్మరించుకోవడంతో పాటు పితృదోషనివారణకు ఇది దోహదపడుతుందని తెలిపారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న ట్రస్ట్ చైర్మన్ బొగ్గవరపు సీతారామకృష్ణ మాట్లాడుతూ ప్రతి అమావాస్య రోజున అన్నవితరణ, దానధర్మాలు నిర్వహించడం ద్వారా గతించిన వారి ఆత్మలకు శాంతి చేకూరుతుందని, కుటుంబంలో శుభఫలితాలు, సత్కర్మలు పెరుగుతాయని అన్నారు.తెలంగాణ రాష్ట్రం కోదాడకు చెందిన కనుమర్లపూడి శ్రీహరి మాట్లాడుతూ అమావాస్య అన్నదానం ద్వారా పూర్వీకులను గౌరవించడం, పితృదోష నివారణ, ఆధ్యాత్మిక పుణ్యం, శాంతి, శ్రేయస్సు, కర్మశుద్ధి, ఆత్మశుద్ధి కలుగుతాయని పేర్కొన్నారు. తాను కోదాడలో గత 19 నెలలుగా ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు.కార్యక్రమంలో ట్రస్ట్ సభ్యులు చలపాటి జనార్దన, నడకుదుటి రామరాజు, దూపకుంట్ల రాంమోహన్‌రావు, ఆత్మకూరి రమేష్‌తో పాటు ఆర్యవైశ్య సంఘం నాయకులు పబ్బతి జనార్దనరావు, మారం వెంకటేశ్వరరావు, మహంకాళి కోటి, మహంకాళి వెంకన్న, చలపాటి పార్ధ, కొత్తా భాను ప్రసాద్, చింతలపూడి రమణ, ఉడతా శ్రీను, ఊటుకూరి వెంకట సత్యనారాయణ గుప్త, జూలూరి నాగేశ్వరరావు, దూపకుంట్ల గుప్తా, మహంకాళి భాస్కరరావు, మిట్టపల్లి మురళీ, పారేపల్లి వెంకటేశ్వర రావు, జెమిలి మల్లేష్, కేతేపల్లి సత్యంబాబు, పబ్బతి కిషోర్, చల్లా శ్రీను (వెన్నెల) తదితరులు పాల్గొన్నారు.



# 40 మందికి ఉజ్వల గ్యాస్ కనెక్షన్ల పంపిణీ.

### మహిళా సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యమన్న ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య

వీరులపాడు, నిర్భయవార్త జిల్లా ప్రతినిధి:వీరులపాడు మండలం జుజ్జూరు గ్రామంలో ప్రధానమంత్రి ఉజ్వల పథకం కింద 40 మంది అర్హులైన లబ్ధిదారులకు గ్యాస్ కనెక్షన్లు, సిలిండర్లను ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య మంగళవారం పంపిణీ చేశారు.



ఈ కార్యక్రమం లో అధికారులు, ఎన్డీఏకూటమి నాయకులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే తంగిరాల సౌమ్యమాట్లాడుతూ మహిళల జీవన ప్రమాణాల మెరుగుదల, ఆరోగ్య పరిరక్షణ, కుటుంబాలపై ఆర్థిక భారం తగ్గించడమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని తెలిపారు. ఉజ్వల పథకం, ఉచిత బస్సుప్రయాణం వంటి సంక్షేమ కార్యక్రమాలను మహిళల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకుని అమలు చేస్తున్నామని చెప్పారు.రాష్ట్ర ఆర్థిక పరిస్థితులు సవాళ్లతో ఉన్నప్పటికీ ప్రజలకు ఇచ్చిన హామీల అమలుకు ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. గ్రామీణ మహిళలు పొగరహిత వంటగదులతో ఆరోగ్యకరమైన జీవనం సాగించేందుకు ఉజ్వల పథకం దోహదపడుతుందని పేర్కొన్నారు. కార్యక్రమంలో అధికారులు, ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం చైర్మన్లు, నీటి సంఘం అధ్యక్షులు, స్థానిక ప్రజాప్రతి నిధులు, కూటమి నాయకులు, కార్యకర్తలు, లబ్ధిదారులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# పవన్ కళ్యాణ్ త్వరగా కోలుకోవాలని పోలేరమ్మ ఆలయంలో జనసేన ప్రత్యేక పూజలు.

నెల్లూరు జిల్లా, బుచ్చిరెడ్డిపాలెం, నిర్భయవార్త జిల్లా ప్రతినిధి:.ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి, జనసేన పార్టీ అధ్యక్షుడు కొణిదల పవన్ కళ్యాణ్ ఇటీవల జరిగిన శస్త్రచికిత్స అనంతరం త్వరగా కోలుకొని సంపూర్ణ ఆరోగ్యంతో ప్రజాసేవలో మరింత చురుకుగా కొనసాగాలని ఆకాంక్షిస్తూ నెల్లూరు జిల్లా బుచ్చిరెడ్డిపాలెంలోని శ్రీశ్రీశ్రీ పోలేరమ్మ తల్లి ఆలయంలో జనసేన నాయకులు ప్రత్యేక పూజలు నిర్వహించారు.బుచ్చిరెడ్డిపాలెం: జనసేన పార్టీ యువ నాయకుడు చిరమణ సురేష్ బాబు ఆధ్వర్యంలో స్థానిక శ్రీశ్రీశ్రీ పోలేరమ్మ తల్లి ఆలయంలో శనివారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఇటీవల విజయవంతంగా శస్త్రచికిత్స చేయించుకున్న ఉప ముఖ్యమంత్రి కొణిదల పవన్ కళ్యాణ్ త్వరగా సంపూర్ణ ఆరోగ్యంతో కోలుకొని తిరిగి ప్రజాసేవలో మరింత ఉత్సాహంగా కొనసాగాలని అమ్మవారిని ప్రార్థించారు.ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక అర్చనలు, పూజలు నిర్వహించి పవన్ కళ్యాణ్ ఆరోగ్యం కోసం సంకల్పం చేశారు. కార్యక్రమంలో జనసేన నాయకులు, వీర మహిళలు, జనసైనికులు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొని పవన్ కళ్యాణ్ త్వరగా కోలుకోవాలని సామూహికంగా ప్రార్థనలు చేశారు.ఈ సందర్భంగా చిరమణ సురేష్ బాబు మాట్లాడుతూ, రాష్ట్ర ప్రజల కోసం నిరంతరం కృషి చేస్తున్న పవన్ కళ్యాణ్ సంపూర్ణ ఆరోగ్యంతో త్వరగా కోలుకుని మరింత శక్తివంతంగా ప్రజలకు సేవలందించాలని ఆకాంక్షించారు.అమ్మవారి ఆశీస్సులతో ఆయన త్వరగా కోలుకుని ప్రజల మధ్యకు రావాలని జనసేన శ్రేణులు మనస్ఫూర్తిగా కోరుకుంటున్నట్లు తెలిపారు.



# హెచ్ఎంఎం కరస్పాండెంట్ దేవ సుందరం సస్పెండ్.

రైల్వే కోడూరు నియోజకవర్గం, నిర్భయవార్త జిల్లా ప్రతినిధి:సంబంధించిన పూర్తి వివరాలు క్రింది విధంగా ఉన్నాయి:

ఘటన నేపథ్యం (ఫిబ్రవరి 12, 2026):రైల్వే కోడూరు పట్టణంలోని స్థానిక హెచ్.ఎమ్.ఎమ్ హైస్కూల్లో కరస్పాండెంట్‌గా పనిచేస్తున్న దేవ సుందరం, గత ఫిబ్రవరి 12వ తేదీన పాఠశాలకు చెందిన ఇద్దరు విద్యార్థులను తన వ్యక్తిగత ఇంటి పనుల నిమిత్తం ఇంటికి తీసుకెళ్లారు. అక్కడ ఆ పిల్లలు పని సరిగ్గా చేయలేదనే నెపంతో వారిపై విపరీతంగా, అమానుషంగా దాడి చేశారు. ఈ క్రమంలో తీవ్ర గాయాలకు గురైన ఒక విద్యార్థికి ఫిట్స్ (మూర్ఛ వ్యాధి) రావడంతో పరిస్థితి విషమించి, ఆ బాలుడిని వెంటనే ఆస్పత్రిలో చేర్పించాల్సి వచ్చింది.తల్లిదండ్రులు, ఎస్.ఎఫ్.ఐ (ాఖీ×) ఆగ్రహం:విషయం తెలుసుకున్న విద్యార్థుల తల్లిదండ్రులు తీవ్ర ఆందోళనకు గురై, పాఠశాల వద్దకు చేరుకుని నిరసన వ్యక్తం చేశారు. ఈ అన్యాయంపై స్పందించిన ాఖీ× జిల్లా ఉపాధ్యక్షులు లతీఫ్ ఆధ్వర్యంలో విద్యార్థి సంఘం నాయకులు, బాధితులకు న్యాయం జరగాలని, సదరు కరస్పాండెంట్‌పై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ పెద్ద ఎత్తున ధర్నా నిర్వహించారు.కలెక్టర్, డీఈఓలకు ఫిర్యాదు -- సుదీర్ఘ విచారణ:బాధ్యుడైన దేవ సుందరంపై చర్యలు తీసుకోవాలని కోరుతూ విద్యార్థి సంఘాలు, తల్లిదండ్రులు ఈ విషయాన్ని జిల్లా కలెక్టర్ వెంకటేశ్వర్లు, అలాగే జిల్లా విద్యాశాఖాధికారి (ణజూ) దృష్టికి తీసుకెళ్లారు. గత నాలుగు నెలలుగా ఈ వ్యవహారంపై అధికారులు అంతర్గత విచారణ జరిపారు.





నాలుగున్నర నెలల తర్వాత సస్పెన్షన్ వేటు:బాధితులు, విద్యార్థి సంఘాల నిరంతర పోరాటం, అధికారుల విచారణ అనంతరం ఎట్టకేలకు నాలుగున్నర నెలల తర్వాత తిరుపతి జిల్లా కలెక్టర్ వెంకటేశ్వర్లు కీలక నిర్ణయం తీసుకున్నారు. పాఠశాల పిల్లలను వ్యక్తిగత పనులకు వాడుకోవడమే కాకుండా, వారిపై దాడికి పాల్పడినందుకు గానూ కరస్పాండెంట్ దేవ సుందరంను సస్పెండ్ చేస్తూ కలెక్టర్ అధికారిక ఉత్తర్వులు జారీ చేశారు.హర్షం వ్యక్తం చేసిన బాధితులు:చాలా కాలం నిరీక్షించినప్పటికీ, అక్రమాలకు పాల్పడిన కరస్పాండెంట్‌పై కలెక్టర్ సస్పెన్షన్ వేటు వేయడం పట్ల బాధిత విద్యార్థుల తల్లిదండ్రులు, ాఖీ× నాయకులు తీవ్ర సంతోషం మరియు హర్షం వ్యక్తం చేశారు. న్యాయం గెలిచిందని, ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా ఈ చర్య ఒక హెచ్చరిక లా పనిచేస్తుందని వారు పేర్కొన్నారు.

# అసాధ్యాన్ని సుసాధ్యం చేసిన అల్లూరి జిల్లా కలెక్టర్ నిశాంతి.

పాడేరు,అల్లూరి జిల్లా, నిర్భయవార్త జిల్లా ప్రతినిధి:కేంద్ర ఎన్నికల సంఘం చేపట్టిన ప్రత్యేక ఓటరు నమోదు (ఎస్ఐఆర్) కార్యక్రమంలో అల్లూరి సీతారామరాజు జిల్లా రాష్ట్రంలో తొలి స్థానంలో నిలవడం విశేషంగా నిలిచింది. గత వారం రోజుల క్రితం రాష్ట్ర స్థాయిలో 28వ స్థానంలో ఉన్న జిల్లా, నిర్ణీత గడువులోనే అగ్రస్థానానికి చేరుకోవడం వెనుక జిల్లా కలెక్టర్ టి. నిశాంతి సమర్థవంతమైన నాయకత్వం, అధికార యంత్రాంగంతో సమన్వయం, క్షేత్రస్థాయిలో పర్యవేక్షణ కీలక పాత్ర పోషించాయని ప్రజలు అభిప్రాయపడుతున్నారు.ఏజెన్సీ ప్రాంతంలో మారుమూల గ్రామాలు, రవాణా సౌకర్యాల లేమి, నెట్‌వర్క్ సమస్యలు, విద్యుత్ అంతరాయం వంటి అనేక ప్రతికూల పరిస్థితులు ఉన్నప్పటికీ అధికారులు గ్రామాల వారీగా పర్యటించి ప్రజలకు ఓటు హక్కు ప్రాధాన్యతను వివరించారు. ప్రతి అర్హుడూ ఓటరుగా నమోదు అయ్యేలా ప్రత్యేక చర్యలు చేపట్టడంతో జిల్లా రాష్ట్రంలోనే మొదటి స్థానంలో నిలిచింది.జిల్లా కలెక్టర్ బాధ్యతలు చేపట్టిన నాటి నుంచి విద్య, వైద్యం, వ్యవసాయం, సంక్షేమం, ఉపాధి వంటి అన్ని రంగాలపై ప్రత్యేక దృష్టి సారిస్తూ ప్రజలకు చేరువగా పనిచేస్తున్నారని స్థానికులు పేర్కొంటున్నారు. రైతులకు ఎరువుల కొరత లేకుండా చర్యలు తీసుకోవడం, నిరుద్యోగ యువతకు ఉద్యోగావకాశాల కల్పన కోసం వివిధ సంస్థలతో సమన్వయం చేయడం, ప్రభుత్వ పథకాలను అర్హులందరికీ చేరవేయడంలో ప్రత్యేక శ్రద్ధ చూపుతున్నారని ప్రశంసిస్తున్నారు.గిరిజన ప్రాంతాల సమగ్ర అభివృద్ధి, యువతకు ఉపాధి, నాణ్యమైన విద్య, మెరుగైన వైద్య సేవలు అందించాలనే లక్ష్యంతో జిల్లా పరిపాలన ముందుకు సాగుతోందని ప్రజలు తెలిపారు. ఎస్ఐఆర్ కార్యక్రమంలో అల్లూరి జిల్లాను రాష్ట్రంలో అగ్రస్థానంలో నిలిపిన కలెక్టర్ టి. నిశాంతికి జిల్లా ప్రజలు అభినందనలు తెలియజేస్తూ, భవిష్యత్తులో కూడా ఇదే స్ఫూర్తితో అభివృద్ధి కార్యక్రమాలు కొనసాగించాలని ఆకాంక్షిస్తున్నారు.

# ఎటపాక జనసేన పార్టీ ఆధ్వర్యంలో పవన్ కళ్యాణ్ త్వరగా కోలుకోవాలని భద్రాచలం రామాలయం లో ప్రత్యేక పూజలు..

భద్రాచలం జూలై 14 నిర్భయ వార్త ప్రతినిధి.ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ కు భుజానికి శస్త్రచికిత్స జరగడంతో ప్రస్తుతం ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న నేపథ్యంలో, ఆయన త్వరగా సంపూర్ణ ఆరోగ్యంతో కోలుకుని తిరిగి ప్రజాసేవలో చురుకుగా పాల్గొనాలని ఆకాంక్షిస్తూ ఎటపాక జనసేన పార్టీ ఆధ్వర్యంలో భద్రాచలం శ్రీ సీతారామచంద్రస్వామి దేవస్థానంలో ప్రత్యేక పూజా కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆలయ అర్చకులు ప్రత్యేక పూజలు, అర్చనలు నిర్వహించి పవన్ కళ్యాణ్ ఆయురారోగ్యాల కోసం శ్రీ సీతారాములవారిని ప్రార్థించారు. అనంతరం జనసేన పార్టీ నాయకులు, కార్యకర్తలు మాట్లాడుతూ పవన్ కళ్యాణ్ త్వరగా కోలుకుని ప్రజల మధ్యకు రావాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో ఎటపాక జనసేన పార్టీ నాయకులు మారసు గంగాధర్, బొడ్డు ఆనంద్, కొమ్ము వెంకటేష్, గోవింద్ వెంకట్, ఓబినేని శివకృష్ణ, తంత్రపల్లి సత్యనారాయణ, మందా సాయి, గడ్డల ప్రవీణ్, మందా రాజేష్ కార్యకర్తలు, అభిమానులు మరియు పలువురు భక్తులు పాల్గొన్నారు..




# ఎస్ఐఆర్ ప్రక్రియను వేగవంతం చేయాలి

### అదనపు కలెక్టర్ విజయేందర్ రెడ్డి

**ఫారాల డిజిటలైజేషన్‌తో పాటు ఓటర్లకు పూర్తి అవగాహన కల్పించాలని బీఎల్‌వోలకు ఆదేశం**

ఉప్పల్ నిర్భయవార్త జిల్లా ప్రతినిధి: మేడ్చల్ మల్కాజిగిరి జిల్లాలో ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ఐఆర్) కార్యక్రమాన్ని వేగవంతంగా నిర్వహించాలని జిల్లా అదనపు కలెక్టర్ విజయేందర్ రెడ్డి అధికారులను ఆదేశించారు. మంగళవారం ఉప్పల్‌లోని 375, 376 పోలింగ్ కేంద్రాల్లో ఏర్పాటు చేసిన ఎన్యూమరేషన్ సెంటర్లను ఆయన పరిశీలించి ఎస్ఐఆర్ ప్రక్రియ పురోగతిని సమీక్షించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ, ఓటర్ల నుంచి స్వీకరిస్తున్న ఎన్యూమరేషన్ ఫారాలను ఆలస్యం చేయకుండా వెంటనే డిజిటలైజ్ చేయాలని సూచించారు. ఫారాల స్వీకరణ, నవొాదం, డిజిటలైజేషన్ ప్రక్రియను సమన్వయంతో వేగవంతం చేయాలని అధికారులను ఆదేశించారు. ఎస్ఐఆర్ ప్రక్రియలో బీఎల్‌వోల పాత్ర అత్యంత కీలకమని పేర్కొన్న ఆయన, ఫారాలను సక్రమంగా పూరించేందుకు ఓటర్లకు పూర్తి స్థాయిలో అవగాహన కల్పించడం వారి బాధ్యత అని స్పష్టం చేశారు. ఓటర్ల సందేహాలను ఓర్పుతో నివృత్తి చేస్తూ, అవసరమైన సహాయ సహకారాలు అందించాలని సూచించారు. ఈ తనిఖీల్లో ఉప్పల్ ఎమ్మార్వో పూల్ సింగ్, ఏఈఆర్‌వోలు, బీఎల్‌వోలు తదితర అధికారులు పాల్గొన్నారు.





# డెంగ్యూ నివారణకు ప్రతి శుక్రవారం 'ఫ్రైడే-డ్రైడే' పాటించాలి.



జగ్గయ్యపేట, నిర్భయవార్త జిల్లా ప్రతినిధి:.డెంగ్యూ వ్యతిరేక మాసోత్సవాల సందర్భంగా జగ్గయ్యపేట ప్రభుత్వ సామాజిక ఆరోగ్య కేంద్రం (సీహెచ్‌సీ)లో మంగళవారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. జిల్లా మలేరియా అధికారి డాక్టర్ రాజు నాయక్ ఆధ్వర్యం లో జరిగిన కార్యక్రమానికి ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య), మున్సిపల్ చైర్మన్ రంగాపురం రాఘవేంద్ర, మున్సిపల్ కమిషనర్ ప్రసాద్ రావు హాజరయ్యారు.అనంతరం ఎన్టీఆర్ సర్కిల్‌లో నిర్వహించిన డెంగ్యూ అవగాహన ర్యాలీలో ప్రజలు, ఏఎన్‌ఎంలు, ఆశా కార్యకర్తల తో కలిసి పాల్గొని డెంగ్యూ నివారణపై ప్రతిజ్ఞచేయించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ డెంగ్యూ వ్యాప్తికి కారణమయ్యే దోమలు నిల్వ నీటిలో వృద్ధి చెందుతాయని, ప్రతి ఇంటి పరిసరాల్లో నీరు నిల్వ ఉండ కుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రతి శుక్రవారం 'ఫ్రైడే-డ్రైడే' కార్యక్రమాన్ని తప్పనిసరిగా నిర్వహించాలని, కూలర్లు, నీటి ట్యాంకులు, పాత్రలు, కొబ్బరి చిప్పలు, పాత టైర్లు తదితర ప్రాంతాల్లో నిల్వ నీటిని తొలగించి శుభ్రత పాటించాలని సూచించారు. ఇంటింటా లార్వా తనిఖీలు నిర్వహిస్తూ ప్రజల్లో పరిశుభ్రత, దోమల నివారణపై అవగాహన కల్పించాలని ఆరోగ్య శాఖ సిబ్బందికి సూచించారు.కార్యక్రమంలో మైనేని రాధాకృష్ణ, సూర్యదేవర రాంప్రసాద్, పేరంసైదేశ్వరరావు, దువ్వల రామకృష్ణ, డాక్టర్ శైల, డాక్టర్ రాహుల్, డాక్టర్ హరికృష్ణ, ఎం.శ్రీనివాసరావు, బి.వెంకటరావు, జానకి, హెల్త్ అసిస్టెంట్లు రమేష్, బ్రహ్మ, ఏఎన్‌ఎంలు, ఆశా కార్యకర్తలు, ఆరోగ్య శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

# పవన్ కళ్యాణ్ త్వరగా కోలుకోవాలి.

### రేబాల ఆంజనేయస్వామి ఆలయంలో జనసైనికుల ప్రత్యేక పూజలు. బెల్లంకొండ కిషోర్ ఆధ్వర్యంలో ఆరోగ్యసిద్ధి కోసం ప్రార్థనలు.

రేబాల, నిర్భయవార్త జిల్లా ప్రతినిధి:. జనసేన పార్టీ అధ్యక్షుడు, ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి శ్రీ పవన్ కళ్యాణ్‌కు ఇటీవల ముంబైలో జరిగిన శస్త్రచికిత్స విజయవంతంగా పూర్తికావడంతో ఆయన త్వరగా సంపూర్ణ ఆరోగ్యంతో కోలుకోవాలని ఆకాంక్షిస్తూ రేబాల శ్రీ ఆంజనేయస్వామి ఆలయంలో జనసైనికులు ప్రత్యేక పూజలు నిర్వహించారు.జనసైనికుడు బెల్లంకొండ కిషోర్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో పవన్ కళ్యాణ్ ఆరోగ్యం కోసం ప్రత్యేక అర్చనలు, పూజలు చేశారు.ప్రజాసేవకు అంకితభావంతో పనిచేస్తున్న పవన్ కళ్యాణ్ త్వరగా కోలుకుని మళ్లీ ప్రజల మధ్యకు రావాలని స్వామివారిని వేడుకున్నట్లు తెలిపారు.ఈ సందర్భంగా బెల్లంకొండ కిషోర్ మాట్లాడుతూ, పవన్ కళ్యాణ్ శస్త్రచికిత్స విజయవంతంగా పూర్తికావడం జనసైనికులకు, అభిమానులకు సంతోషకరమైన విషయమన్నారు. ఆయన సంపూర్ణ ఆరోగ్యంతో త్వరలోనే ప్రజాసేవలో మరింత ఉత్సాహంగా ప్రజాసేవ కొనసాగించాలని ఆకాంక్షించారు. రాష్ట్ర ప్రజలందరూ ఆయన త్వరగా కోలుకోవాలని ప్రార్థించాలని కోరారు.ఈ ప్రత్యేక పూజల్లో శ్రీనివాసులు, మైనారిటీ నాయకుడు షేక్ ఇబ్రహీం, వెంకటేశ్వర్లు, మహ్మద్, వంశీ తదితరులు పాల్గొని పవన్ కళ్యాణ్ త్వరగా కోలుకోవాలని ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు.



# బుచ్చి పోలీస్ స్టేషన్లోని 23 మందిని ఒకే సారి బదిలీ చేసిన SP అజిత.




నెల్లూరు జిల్లా, బుచ్చిరెడ్డిపాలెం, నిర్భయవార్త జిల్లా ప్రతినిధి:.హత్య కేసు తప్పుదోవ పట్టించిన బుచ్చిరెడ్డిపాలెం పోలీసు CI శ్రీనివాసరావు ను VR కు పంపడం తో పాటు స్టేషన్ లోని 23 సిబ్బందిని మొత్తం బదిలీచేసిన జిల్లాూా డాక్టర్ అజిత వేజెండ్ల.నెల్లూరు జిల్లా బుచ్చిరెడ్డిపాలెం పోలీస్ స్టేషన్లో సీఐ మాతంగి శ్రీనివాసరావును ఎ= కు పంపడంతో పాటు.. స్టేషన్లో ఉన్న మొత్తం 23 మందిని ఎస్పీ అజిత వేజెండ్ల బదిలీ చేశారు. బుచ్చిరెడ్డిపాలెం మండలం వ్యవసాయ అధికారి శ్రీహరి జూన్ 15న మృతి చెందారు. ముందుగా గుండెపోటుగా చిత్రీకరించారు. తర్వాత సొంత బావమరిది ఆస్తి కోసం కుక్కలను చంపే ఇంజక్షన్లు ఎక్కించినట్లు వెలుగులోకి వచ్చింది. మొదట హత్య అని చెప్పినా ఆ కోణంలో దర్యాప్తు చేయకపోవడం, కేసును పక్కదోవ పట్టించారనే ఆరోపణలతో పీఎస్ సిబ్బందిపై వేటు పడింది.

# ఆ మహిళలు ఏమయ్యారు?



దీర్ఘకాల అశాంతి, హింస మహిళలపై ఎలాంటి ప్రభావం చూపుతుందో అనడానికి కాశ్మీర్ సాక్ష్యం. ఉగ్రవాదులు, ఆర్మీ దాడుల్లో ఎందరో యువత కనిపించకుండా పోవడం, హతమారడం అక్కడ నిత్య కృత్యం. అలాంటిచోట చాలామంది మహిళలు 'అర్ధ వితంతువులు' (భర్త చనిపోయాడో, లేదో తెలియని వారిని అలా పిలుస్తున్నారు)గా చలామణి అవ్వడం ఎప్పటి నుండో ఉంది. తాజాగా అంతకంటే భయంకరమైన విషయం ఒకటి వెలుగుచూసింది. పార్లమెంటులో భారత హోం వ్యవహారాల సహాయ మంత్రి అజయ్ కుమార్ సమర్పించిన నివేదిక ప్రకారం 2019 నుండి ఇప్పటి వరకు జమ్మూ కాశ్మీర్‌లో దాదాపు 10 వేల మంది మహిళలు, బాలికలు అదృశ్యమయ్యారు. కనిపించకుండా పోయిన ఆ మహిళల కుటుంబాలు ఏళ్లతరబడి ఆ బాధను అనుభవిస్తున్నాయి. అయినా నేటికీ వారి ఆచూకీ లేదు. అసలు ఉన్నారో లేదో తెలియదు.

**అదృశ్యాల వెనుక వేదన ...**

తల్లిగా, భార్యగా, చెల్లిగా, అక్కగా, కూతురుగా ఉండాల్సిన ఆ మహిళలు ఎక్కడికి వెళ్లారు? బలవంతపు నిర్బంధం వారిని ఎన్ని చిత్రహింసలకు గురిచేస్తోంది? ఈ ప్రశ్నలకు సమాధానం చెప్పేవారు ఎవరూ లేరు. నివేదిక ప్రకారం 18 ఏళ్ల పైబడిన వారు 9765 మంది, 18 ఏళ్ల లోపు వారు 1,148 మంది. అధికారిక లెక్కల్లోనే ఇంతమంది ఉంటే.. అనధికారికంగా ఈ సంఖ్య ఎంత ఉంటుందో ఊహించడానికే కష్టంగా ఉంది. 'వాయిస్ ఆఫ్ అమెరికా' రిపోర్ట్ ప్రకారం కనిపించకుండా పోతున్న మహిళలు ఎక్కువగా కతువా జిల్లాకు చెందినవారు. ప్రతి నెలా అక్కడ 'మిస్సింగ్ ఉమెన్' కేసులు నమోదు అవుతూనే ఉంటున్నాయి. మహిళలు అదృశ్యం అవుతున్న ఉదంతాలు కాశ్మీర్‌కు కొత్త కాదు. 'ఆమ్నెస్టీ ఇంటర్నేషనల్', 'ఐక్యరాజ్యసమితి', 'యుఎస్ డిపార్ట్ మెంట్ ఆఫ్ స్టేట్', 'కంట్రీ రిపోర్ట్ ఆన్ హ్యూమన్ రైట్స్' వంటి అంతర్జాతీయ సంస్థలు ఏళ్ల తరబడి కాశ్మీర్‌లో బలవంతపు అదృశ్యాలు, చట్టవిరుద్ధ హత్యలు, చిత్రహింసలు, సామూహిక దహనాలు వంటివి జరుగుతున్నాయని నమోదుచేశాయి. దశాబ్దాలుగా అర్ధ వితంతువులుగా మారిపోయిన మహిళలు అక్కడ 10 వేల మందికి పైగానే ఉన్నారని గత నివేదికలు పేర్కొన్నాయి.

**న్యాయం ఎప్పుడు?**

ఇప్పుడు కొత్త తరం కూడా ఆ బాధను అనుభవిస్తోంది. ఇన్ని వేల మంది మహిళలు కనిపించకపోవడం ప్రాంతీయ సమస్య కాదు. హత్యలు, అత్యాచారాలకు బలౌతున్న కుటుంబాలకు న్యాయం అందడం లేదు. న్యాయం కోసం దశాబ్దాలుగా కోర్టు గుమ్మం ముందు పడిగాపులు పడడం కాశ్మీరీల దైనందిన జీవితంలో భాగం అయిపోయింది. స్వాతంత్య్రం వచ్చి ఇన్నేళ్లవుతున్నా రాజ్యాంగం కల్పించిన జీవించే హక్కు దక్కకుండా కాశ్మీరీ మహిళలు జీవిస్తున్నారు. అదృశ్యాలు, అత్యాచారాలు, కుటుంబాలు విచ్ఛిన్నమవ్వడాలు, స్థానభ్రంశాలు వారిని నేటికీ పట్టి పీడిస్తున్నాయి. కాశ్మీర్ సంఘర్షణ అక్కడి మహిళల్లో సామాజిక, ఆర్థిక అభద్రతకు కారణమవుతోంది. ఫలితంగా దీర్ఘకాలిక సామాజిక, మానసిక క్షోభ వారిని వెంటాడుతోంది. ఈ పరిస్థితి నుండి ఆ మహిళలు విముక్తి అవ్వాలంటే అంతర్జాతీయ సమాజం ఈ అదృశ్యాలపై దృష్టి పెట్టాలి. పారదర్శకమైన, స్వతంత్ర విచారణలు జరిగేలా పిలుపు ఇవ్వాలి. సాక్ష్యాధారాలు ఉన్న చోట పక్షపాత బుద్ధి చూపకుండా యంత్రాంగం వ్యవహరించేలా సంపూర్ణ మద్దతు ఇవ్వాలి. మానవ హక్కులు ఎంపిక చేసుకున్నవి కావు.. జాతి, మతం, కులం, రాజకీయ అనుబంధం లేకుండా ప్రతి ఒక్కరికీ సమానంగా అవి వర్తించాలి. ఇవేమీ జరగకుండా అదృశ్యమైపోయిన ఆ మహిళల జాడ కనిపించదు. ఏళ్లు గడుస్తున్నా కాశ్మీర్‌ను 'ఆ మహిళలు ఎక్కడ ఉన్నారు?' అన్న ప్రశ్న వెంటాడుతూనే ఉంటుంది.

## పూరీలు ఎక్కువసేపు ఉబ్బి ఉండాలంటే..



ఇంట్లో పూరీలు చేసినప్పుడు కళాయిలో బాగా ఉబ్బినా, ప్లేట్‌లోకి తీసిన కొద్దిసేపటికే మెత్తబడి అణిగిపోతుంటాయి. అలాకాకుండా ఉండాలంటే ఈ చిట్కాలు పాటించాలి.

- పూరీలు బాగా రావాలంటే పిండి కొద్దిగా గట్టిగా కలుపుకోవాలి. ఉండాలి. అలా చేస్తే పూరీలు నూనెను తక్కువగా పీల్చుకుని ఎక్కువసేపు ఉబ్బి ఉంటాయి.
- గోధుమపిండిలో ఓ రెండు టీ స్పూన్ల బొంబాయి రవ్వ కలిపినా పూరీలు త్వరగా అణిగిపోకుండా ఉంటాయి.
- పిండిలో ఒక స్పూన్ వేడి నూనె కలిపినా పూరీలు ఎక్కువసేపు పొంగి ఉంటాయి.
- పిండి కలిపిన వెంటనే కాకుండా 15 నుంచి 20 నిమిషాలు మూతపెట్టి ఉంచిన తర్వాత పూరీలు ఒత్తుకోవాలి.
- పూరీలను ఒకే పరిమాణంలో, ఒకే మందంతో ఒత్తుకోవాలి. నూనె వేడి సరైన స్థాయిలో ఉండేలా చూసుకోవాలి. నూనె చల్లగా ఉంటే పూరీలు ఎక్కువ నూనె పీల్చుకుని మెత్తబడిపోతాయి. మరీ ఎక్కువ వేడిగా ఉంటే బయట మాత్రమే కాలిపోతాయి, లోపల సరిగా ఉడకవు. కాబట్టి పూరీని నూనెలో వేసిన వెంటనే అది నెమ్మదిగా పైకి తేలుతూ ఉబ్బడం ప్రారంభించేలా నూనె వేడి ఉండాలి.
- పూరీలను ఒకదానిపై ఒకటి పేర్చకుండా, నూనె పూర్తిగా వడకట్టిన తర్వాత మాత్రమే ప్లేట్‌లో పెట్టుకోవాలి. అవసరమైతే టిష్యూ పేపర్‌పై కాసేపు ఉంచి తరువాత సర్వ్ చేయవచ్చు.

# చెద పురుగులు ఇలా నివారించాలి..



వర్షాకాలం తేమకు గోడలు, కిటికీలు, కప్‌బోర్డుల్లో చెదలు పడుతుంటాయి. చెక్క ఫర్నీచర్, కిటికీలు, ఇతర చెక్క వస్తువులు ఈ చెదల వల్ల లోపల నుంచి పాడవుతాయి. వీటిని పట్టించుకోకుండా ఉంటే చాలా నష్టం జరుగుతుంది. వర్షాకాలంలో ఇళ్లను చెదలు బారి నుంచి రక్షించుకునేందుకు ఈ చర్యలు తీసుకుంటే సరిపోతుంది.

**నీరు లీకేజీ ఉందేమో చూడాలి** : ఇంట్లో నీరు కారుతున్నా లేదా తేమ ఉన్నా వెంటనే మరమ్మతులు చేయాలి. నీరు కారుతున్న పైకప్పులు, తడిగా ఉన్న గోడలు, లీక్ అవుతున్న కుళాయిలు, పైపులు చెదపురుగులు వృద్ధి చెందడానికి అనుకూలమైన వాతావరణాన్ని కల్పిస్తాయి. అందువల్ల, వర్షాకాలంలో ఈ ప్రాంతాలను క్రమం తప్పకుండా తనిఖీ చేయాలి.

మారతాయి. ఈ ప్రాంతాలలో ఎగ్జాస్ట్ ఫ్యాన్‌లను ఉపయోగించాలి.

**ఫర్నిచర్‌ను సరైన పద్ధతిలో ఉంచాలి** : చెక్క ఫర్నిచర్ ను నేరుగా తడి గోడ లేదా నేలకు ఆనుకుని ఉంచకూడదు. వీలైనప్పుడల్లా, వెంటిలేషన్ కోసం ఫర్నిచర్, గోడ మధ్య చిన్న ఖాళీని ఉంచాలి. ఫర్నిచర్‌ను క్రమం తప్పకుండా శుభ్రం చేయాలి. చెదపురుగుల మందు లేదా వార్నిష్‌ను పూయాలి. వర్షాకాలంలో పాత వార్తాపత్రికలు, కార్డ్‌బోర్డ్ పెట్టెలు, పనికిరాని చెక్క ముక్కలను నేలపై ఉంచకూడదు.

**పరిశుభ్రతపై ప్రత్యేక శ్రద్ధ** : ఇంటి పరిసరాల్లోని పరిశుభ్రతపై ప్రత్యేక శ్రద్ధ వహించాలి. గోడల దగ్గర కట్టెల కుప్పలు, ఎండుటాకులు లేదా మట్టి లేకుండా చూసుకోవాలి. కిటికీలు, తలుపులు, గాలి

ప్రయోజనకరంగా ఉంటుంది.

**ఈ విషయాలను నిర్లక్ష్యం చేయకూడదు** : గోడలపై సన్నని మట్టి కనిపించడం, చెక్కను తట్టినప్పుడు బోలు శబ్దం, ఫర్నిచర్‌లో చిన్న రంధ్రాలు లేదా కిటికీల దగ్గర చెదపురుగుల రెక్కలు కనిపిస్తే, వాటిని నిర్లక్ష్యం చేయకూడదు. ఈ సంకేతాలు తీవ్రమైన చెదపురుగుల వ్యాప్తిని సూచించవచ్చు. వీలైనంత త్వరగా నివారణ పద్ధతులు

# హైడర్ టెన్షన్.. ప్రాణం తీసే బందిపోటు రక్తపోటు

అధిక రక్తపోటు (హైపర్‌టెన్షన్).. బందిపోటులా విరుచుకుపడుతుంది. సకాలంలో స్పందించకపోతే అకస్మాత్తుగా ప్రాణం తీస్తుంది. మారుతున్న జీవన శైలి, ఆహారపు అలవాట్లు, శారీరక శ్రమ తగ్గడం, మానసిక ఒత్తిళ్లు పెరగడం తదితర కారణాల వల్ల ఈ మధ్య కాలంలో రక్తపోటు బాధితుల సంఖ్య రోజురోజుకూ పెరిగిపోతున్నది. ప్రతి 100 మందిలో 45 మందికి రక్తపోటు సమస్య ఉన్నదంటే పరిస్థితి ఎలా ఉందో అర్థం చేసుకోవచ్చు. రక్తపోటు అధికంగా (హైపర్ టెన్షన్) ఉన్నా లేదా రక్తపోటు తక్కువగా ఉన్నా ప్రమాదమే. రెండు సమస్యలు కూడా ప్రాణాంతకవే! అసలు హైపర్‌టెన్షన్ అంటే ఏమిటి? ఇది రావడానికి గల కారణాలు, సాధారణంగా ఎంత ఉండాలి? అధిక రక్తపోటు వల్ల కలిగే అనర్థాలు, రక్తపోటు పడిపోవడం వల్ల కలిగే నష్టాలు, అధిక రక్తపోటు సమస్య రాకుండా ఉండటానికి తీసుకోవాల్సిన జాగ్రత్తలు, సమస్య ఉన్నవారు పాటించాల్సిన నియమాలు తదితర అంశాలను నేటి ఊపిరిలో తెలుసుకుందాం..గుండె, రక్తనాళాల్లో ప్రవహించే రక్తం వాటి గోడలపై చూపించే ఒత్తిడి లేదా పీడనాన్ని రక్తపోటు అంటారు. వాస్తవానికి రక్తపోటు అనేది రోగం కాదు. రోగ లక్షణమూ కాదు. అదొక జీవ లక్షణం. సాధారణంగా ఒక వ్యక్తి ఆరోగ్య స్థితిని సంక్షిప్తంగా వర్ణించడానికి వైద్యులు నాలుగు రకాల వైటల్ సైన్‌లను (జీవ లక్షణాలు లేదా గుర్తులు)ను పరిగణనలోకి తీసుకుంటారు. అందులో 1.శరీర ఉష్ణోగ్రత 2. నాడి లేదా హృదయ స్పందన (పల్స్ రేట్ లేదా హార్ట్ బీట్). 3. రెస్పిరేషన్ రేట్ 4. రక్త పోటు (బ్లడ్ ప్రెషర్). మనిషిలో ఈ నాలుగు జీవ లక్షణాలు లేకపోతే సదరు వ్యక్తి మరణించినట్లు నిర్ధారిస్తారు. అంటే ఒక వ్యక్తి ప్రాణాలతో ఉండాలంటే ఆ శరీరంలో సాధారణ ఉష్ణోగ్రత, నాడి, హృదయ స్పందన, రెస్పిరేషన్, బీపీ ఉండాల్సిందే. అంతేకాకుండా ఈ నాలుగు జీవ లక్షణాలు సైతం నిర్ణీత పరిధిలోనే ఉండాలి. వాటిలో హెచ్చుతగ్గులు ఏర్పడితే అనారోగ్యం తప్పదు. మితిమీరితే మరణం తప్పదు. సాధారణంగా రక్తపోటు అనేది ప్రతి మనిషిలో ఉంటుంది. అయితే ఉండాల్సిన దాని కంటే అధికంగా ఉంటే దానిని అధిక రక్తపోటు లేదా హైపర్‌టెన్షన్ అంటారు. ఉండాల్సిన దానికన్నా తక్కువగా ఉంటే దానిని హైపోటెన్షన్ లేదా లో–బీపీ అని పిలుస్తారు.



**శరీరమంతా ఒకేలా ఉండదు**

రక్తపోటు అనేది మన గుండె ఎంత కష్టపడి పనిచేస్తున్నదో సూచిస్తుంది. రక్తనాళాల్లో రక్తం అలల మాదిరి ఉరకలు వేస్తూ ప్రవహించడం వల్ల రక్తనాళాల గోడలపై ఒత్తిడి పెరుగుతుంది. ఈ ఒత్తిడి గుండెకు దగ్గరగా ఉన్నప్పుడు అధికంగానూ, దూరం వెళ్తున్న కొద్ది తగ్గుతూ కేశనాళికల దగ్గర నెమ్మదిగా ప్రవహించి సిరలకు చేరుకుంటుంది. సిరల ద్వారా మరింత నెమ్మదిగా కండరాల సహాయంతో మళ్లీ గుండెకు చేరుకుంటుంది. ఒక్కో సందర్భంలో ఒక్కో రకమైన పీడనం ఉండటం వల్ల శరీరమంతటా రక్తపోటు ఒకేలా ఉండదు. ఈ పీడనం అనేది శరీరమంతా ఒకేలా ఉండనందున సాధారణంగా జబ్బ మీద ఈ రక్తపోటును కొలవడం జరుగుతుంది. ఈ రక్తపోటు అనేది మారుతూ ఉంటుంది. మానసిక ఒత్తిడి, పరిసరాలు అంటే కొంత మందికి వైద్యులను చూసినా లేదా అక్కడున్న వైద్యపరికరాలను చూసినా గుండె దడ పెరిగి రక్తపోటు పెరుగుతుంది.

**రెండు సంఖ్యలు**

సాధారణంగా గుండె కొట్టుకోవడం మనందరికీ తెలిసిన విషయమే. అయితే గుండె కొట్టుకునే ప్రక్రియలో దగ్గరకు ముడుచుకున్నప్పుడు రక్తం ఒక్క ఉదుటున ముందుకు దుంకుతుంది. ఆ సమయంలో రక్తపోటు అధికంగా ఉంటుంది. దీనినే సిస్టాలిక్ ప్రెషర్ అంటారు. ఈ పోటు విలువ 100 నుంచి 140 ఎఎంస్త్ర ఉంటే దానిని సాధారణంగా పరిగణిస్తారు. గుండె వ్యాకోచించినప్పుడు లేదా వికసించుకున్నప్పుడు రక్తప్రవాహ పీడనం తక్కువగా ఉంటుంది. దీనినే డయస్టాలిక్ ప్రెషర్ అంటారు. ఇందులో పీడనం 60–90 లోపు ఉంటే దానిని సాధారణ స్థాయిగా పరిగణిస్తారు. గతంలో అయితే ఆరోగ్యవంతునిలో రక్తపోటు 120/80గా పరిగణించేవారు. మారుతున్న పరిస్థితుల ఆధారంగా ఇప్పుడు డబ్ల్యూహెచ్ఓ మార్గదర్శకాల ప్రకారం 140/90ని సాధారణ రక్తపోటుగా పరిగణిస్తున్నారు. ఇంతకంటే ఎక్కువగా ఉంటే వారు హైపర్‌టెన్షన్‌తో బాధపడుతున్నట్లుగా గుర్తించి వెంటనే చికిత్స అందించాల్సి ఉంటుంది.

# కిడ్నీ బాధితులు బీట్‌రూట్ తినొచ్చా?

మధుమేహం, అధిక రక్తపోటు, మారిన జీవనశైలి, అనారోగ్యకరమైన ఆహారపు అలవాట్ల కారణంగా కిడ్నీ సంబంధిత వ్యాధులు రోజురోజుకూ పెరుగుతున్నాయి. ఇలాంటి పరిస్థితుల్లో కిడ్నీ ఆరోగ్యాన్ని కాపాడుకోవడానికి సరైన ఆహారం తీసుకోవడం చాలా ముఖ్యం. ముఖ్యంగా బీట్‌రూట్ కిడ్నీ రోగులకు మంచిదా? లేక హానికరమా? అనే సందేహానికి నిపుణులు ఏమంటున్నారో తెలుసుకుందాం..




**కిడ్నీ బాధితులు బీట్‌రూట్ తినొచ్చా?**

నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ డయాబెటిస్ అండ్ డైజెస్టివ్ అండ్ కిడ్నీ డిసీజెస్ (చీ×ణణఖ) ప్రకారం.. కాల్షియం ఆక్సలేట్ ఎక్కువగా ఉన్న ఆహార పదార్థాలు తీసుకుంటే కిడ్నీలో రాళ్లు వచ్చే ప్రమాదం ఉంటుంది. అలాంటి వారు ఆక్సలేట్ ఎక్కువగా ఉండే ఆహారాలను పరిమితంగా తీసుకోవాలి. బీట్‌రూట్ కూడా అలాంటి ఆహారాల్లో ఒకటి. అయితే, కిడ్నీ బాధితులు బీట్‌రూట్‌ను పూర్తిగా మానేయాల్సిన అవసరం లేదు. కాల్షియం ఆక్సలేట్ రాళ్ల సమస్య లేకపోతే.. వైద్యులు లేదా డైటీషియన్ సలహా మేరకు పరిమిత మోతాదులో బీట్‌రూట్ తీసుకోవచ్చు. అంటే, బీట్‌రూట్ తినాలా వద్దా అనేది మీకు ఉన్న కిడ్నీ సమస్య రకాన్ని బట్టి నిర్ణయించాలి. వైద్యుల సలహా లేకుండా ఆహారంలో పెద్ద మార్పులు చేయకపోవడం మంచిది.

**ఏ ఆహారాలకు దూరంగా ఉండాలి?**

కాల్షియం ఆక్సలేట్ రాళ్లు వచ్చే ప్రమాదం ఉన్నవారు ఈ ఆహారాలను పరిమితంగా తీసుకోవాలని నిపుణులు సూచిస్తున్నారు.

పాలకూర బీట్‌రూట్ బాదం వేరుశెనగ చాక్లెట్ అధిక ఉప్పు ప్రాసెస్ చేసిన ఆహారాలు ప్యాక్ చేసిన స్నాక్స్

**చక్కెర ఎక్కువగా ఉండే పానీయాలు**

వీటిని కూడా తగ్గించడం మంచిది.

**కిడ్నీ బాధితులు ఏం తినాలి?**

కిడ్నీ సమస్యలు ఉన్నవారు వైద్యులు లేదా పోషకాహార నిపుణులు సూచించిన ఆహారాన్నే పాటించాలి. సాధారణంగా, తగినంత నీరు తాగడం, తాజా పండ్లు, తక్కువ ఆక్సలేట్ ఉన్న కూరగాయలు, తృణధాన్యాలు, అవసరమైన మోతాదులో ప్రొటీన్ తీసుకోవడం మంచిది. అలాగే ఉప్పు వినియోగాన్ని తగ్గించి, ప్యాక్ చేసిన, ప్రాసెస్ చేసిన ఆహారాలకు దూరంగా ఉండాలి. వైద్యుల సూచనల మేరకు ఆహారం తీసుకోవడమే కిడ్నీల ఆరోగ్యాన్ని కాపాడుకోవడానికి ఉత్తమ మార్గం.




## ప్రభాస్ 'ఫౌజీ'.. నేచురాలిటీపై ఫుల్ ఫోకస్ పెట్టారా?

పాన్ ఇండియా స్టార్ ప్రభాస్ నటిస్తున్న ప్రతి సినిమా భారీ అంచనాల మధ్య రూపొందుతున్నా.. ఫౌజీ మాత్రం అందుకు భిన్నంగా చర్చనీయాంశమవుతోంది. పాన్ ఇండియా స్టార్ ప్రభాస్ నటిస్తున్న ప్రతి సినిమా భారీ అంచనాల మధ్య రూపొందుతున్నా.. ఫౌజీ మాత్రం అందుకు భిన్నంగా చర్చనీయాంశమవుతోంది. భారీ యాక్షన్, విజువల్ ఎఫెక్ట్స్ కంటే.. కథ జరిగే కాలాన్ని, ఆ ఎన్విరాన్మెంట్ ను న్యాచురల్ గా ప్రేక్షకుల ముందుకు తీసుకురావడంపైనే చిత్రబృందం ఎక్కువ ఎక్కువ దృష్టి పెట్టినట్లు ప్రచారం సాగుతోంది. అందుకే




సినిమాకు సంబంధించిన ప్రతి చిన్న అప్డేట్ ప్రేక్షకుల్లో ఆసక్తిని పెంచుతోంది. దర్శకుడు హను రాఘవపూడి తన సినిమాల్లో ఎమోషన్స్ కు, నేచురాలిటీకి ఎక్కువ ఇంపార్టెన్స్ ఇస్తారనే పేరు ఉంది. అదే శైలిని ఫౌజీలో కూడా కొనసాగించాలని ఆయన ప్రయత్నిస్తున్నట్లు తెలుస్తోంది. 1930ల కాలం నాటి బ్యాక్ డ్రాప్ ను స్క్రీన్ పై రియల్ ఎక్స్పీరియన్స్ తో చూపించేందుకు ప్రత్యేకంగా భారీ సెట్లు నిర్మిస్తున్నారని సమాచారం. ఆ కాలంలో కనిపించే భవనాలు, వీధులు, విలేజ్ ఎన్విరాన్మెంట్, సైనిక శిబిరాలు, డ్రెస్సింగ్ వంటి ప్రతి అంశాన్ని నీట్ గా డిజైన్ చేస్తున్నట్లు టాక్ వినిపిస్తోంది. సినిమాలో నేచురాలిటీ కనిపించాలంటే కేవలం సెట్లు మాత్రమే కాకుండా.. లైటింగ్, లొకేషన్లు, ఆర్ట్ డిపార్ట్మెంట్ పనితీరు కూడా కీలకం. అందుకే ప్రతి ఫ్రేమ్ సహజంగా కనిపించేలా మూవీ టీమ్ ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటోందని తెలుస్తోంది. ప్రేక్షకులు సినిమా చూస్తున్నంతసేపూ అది ఒక సినిమా అనే ఫీలింగ్ కాకుండా.. ఆ కాలంలోకి వెళ్లిపోయిన ఎక్స్పీరియన్స్ కలిగించేలా షూటింగ్ సాగుతోందని ప్రచారం జరుగుతోంది. దేశభక్తి, యుద్ధ నేపథ్యం, భావోద్వేగాలతో కూడిన ఫౌజీ కథలో విజువల్ గ్రాండియర్ తో పాటు రియాలిటీ కూడా సమానంగా ఉండాలని దర్శకుడు భావిస్తున్నట్లు తెలుస్తోంది. అందుకే గ్రాఫిక్స్ పై పూర్తిగా ఆధారపడకుండా.. సాధ్యమైనంత వరకు రియల్ లొకేషన్స్, నేచురల్ షూటింగ్ కే ప్రాధాన్యం ఇస్తున్నారనే వార్తలు వినిపిస్తున్నాయి. ఇది సినిమాకు మరింత ప్రత్యేకత తీసుకురావచ్చని చెప్పాలి. ఇక షూటింగ్ కొనసాగుతున్న దశలోనే సినిమాపై ట్రేడ్ వర్గాల్లో కూడా మంచి ఆసక్తి కనిపిస్తోంది. డిజిటల్, థియేట్రికల్ హక్కులకు సంబంధించి భారీ స్థాయిలో డీల్స్ జరుగుతున్నాయనే ప్రచారం ఉంది.

## శ్రుతిహాసన్ గృహప్రవేశంలో తల్లిదండ్రులు-సోదరి ఎక్కడ?



దీనికి సంబంధించిన ఫోటోలను ప్రముఖ సెలబ్రిటీ ఫోటోగ్రాఫర్ వైరల్ భయానీ సోషల్ మీడియాలో షేర్ చేయడంతో ప్రశంసలతో పాటు నెటిజన్ల మధ్య ఒక ఆసక్తికరమైన చర్చ మొదలైంది. గ్లామరస్ బ్యూటీ, మ్యుజీషియన్ శృతి హాసన్ తన జీవితంలో ఒక కొత్త అధ్యాయాన్ని ప్రారంభించింది. టాలీవుడ్, కోలీవుడ్‌లలో స్టార్ హీరోయిన్‌గా తనకంటూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్న ఈ బ్యూటీ.. తాజాగా చెన్నైలో ఒక కొత్త ఇంటిని కొనుగోలు చేసింది. ఈ నూతన గృహ ప్రవేశ వేడుకను కుటుంబ సభ్యులు, ఆత్మీయుల సమక్షంలో సాంప్రదాయబద్ధంగా పూజా కార్యక్రమాలతో ఘనంగా జరుపుకుంది. దీనికి సంబంధించిన ఫోటోలను ప్రముఖ సెలబ్రిటీ ఫోటోగ్రాఫర్ వైరల్ భయానీ సోషల్ మీడియాలో షేర్ చేయడంతో ప్రశంసలతో పాటు నెటిజన్ల మధ్య ఒక ఆసక్తికరమైన చర్చ మొదలైంది. శృతి హాసన్ కొత్త ఇంటి పూజలో సాంప్రదాయ దుస్తుల్లో ఎంతో అందంగా మెరిసిపోతూ పూజా కార్యక్రమాల్లో పాల్గొంది. ఈ ఫోటోలు చూసిన మెజారిటీ అభిమానులు తనకు శుభాకాంక్షలు తెలుపుతూ కామెంట్లు పెడుతున్నారు. అయితే.. గతంలో ఇచ్చిన కొన్ని ఇంటర్వ్యూలలో తాను -నాస్తికురాలిని- అని ప్రకటించిన శృతి హాసన్.. ఇప్పుడు ఇలా పక్కా సాంప్రదాయబద్ధంగా గృహ ప్రవేశ పూజలు నిర్వహించడంపై కొందరు నెటిజన్లు ఆశ్చర్యం వ్యక్తం చేస్తున్నారు. --నాస్తికురాలన్నావు కదా.. ఇప్పుడు పూజలేంటి?-- అంటూ కొందరు కామెంట్లు పెడుతున్నారు. మరికొందరు నెటిజన్లు ఈ వేడుకలో శృతి హాసన్ తల్లిదండ్రులు (కమల్ హాసన్, సారిక) .. సోదరి అక్షర హాసన్ కనిపించకపోవడాన్ని పాయింట్ అవుట్ చేస్తున్నారు. ఇంత పెద్ద గృహ ప్రవేశ వేడుకలో తల్లిదండ్రులు పక్కన లేకపోవడం ఏంటి? నేటి మోడ్రన్ కల్చర్ ఇలా తయారైంది! అంటూ కొందరు విమర్శనాత్మక కామెంట్లు పెట్టారు. అయితే సెలబ్రిటీల వ్యక్తిగత జీవితాలు, వారి బిజీ షెడ్యూల్స్ భిన్నంగా ఉంటాయని.. అయినా సరే శ్రుతి ఒంటరిగా తన కష్టార్జితంతో కొత్త ఇల్లు కొనుక్కోవడం అభినందించదగ్గ విషయమని మరికొందరు మద్దతుగా నిలుస్తున్నారు. ఏదేమైనా శృతి హాసన్ కొత్త ఇల్లు ప్రస్తుతం ఇండస్ట్రీలో.. సోషల్ మీడియాలో హాట్ టాపిక్‌గా మారింది. శ్రుతిహాసన్ సోదరి అక్షర హాసన్ అంత బిజీగా లేదు కదా! కమల్ హాసన్ వారసురాలిగా, శృతి హాసన్ సోదరిగా సినిమా రంగంలోకి అడుగుపెట్టిన అక్షర హాసన్ ప్రస్తుతం వెండితెరపై ఆశించిన స్థాయిలో బిజీగా లేదనేది వాస్తవం. అమితాబ్ బచ్చన్, ధనుష్‌లతో కలిసి నటించిన బాలీవుడ్ చిత్రం -షమితాబ్- ద్వారా గ్రాండ్ ఎంట్రీ ఇచ్చినా ఆ తర్వాత సరైన సక్సెస్‌లు దక్కలేదు. అజిత్ సరసన -వివేగం-, విక్రమ్ నిర్మించిన -కడారమ్ కొండన్- వంటి చిత్రాలలో నటించినా.. అవి అక్షర కెరీర్‌కు ఆశించినంత బూస్ట్ ఇవ్వలేకపోయాయి. అయితే అక్షర హాసన్ సినిమాలకు పూర్తిగా దూరమైందని చెప్పలేం. కేవలం నటనకే పరిమితం కాకుండా చలనచిత్ర నిర్మాణ రంగం పైనా.. స్క్రిప్ట్ రైటింగ్.. కెమెరా వెనుక ఉండే సాంకేతిక విభాగాలపై ఎక్కువ ఆసక్తి చూపిస్తోంది.

## సోషల్ మీడియాను పక్కాగా వాడుకున్న మొట్ట మొదటి సినిమా?

ఈరోజుల్లో సోషల్ మీడియా ప్రమోషన్ ప్రతిదానికి అవసరంగా మారింది. కానీ ఒకప్పుడు ఇంతగా సోషల్ మీడియా లేదు. ఈరోజుల్లో సోషల్ మీడియా ప్రమోషన్ ప్రతిదానికి అవసరంగా మారింది. కానీ ఒకప్పుడు ఇంతగా సోషల్ మీడియా లేదు. అలాంటి రోజుల్లో కూడా తమ సినిమా ప్రమోషన్స్ కి సోషల్ మీడియాని సమర్థంగా ఉపయోగించుకున్న ఘనత రాజమౌళి కాంపౌండ్ ది. భారతీయ చలనచిత్ర పరిశ్రమలో -బాహుబలి- చిత్రానికి ముందు, ఆ తర్వాత అనేంతలా మార్కెటింగ్ వ్యూహాలు మారిపోయాయని తాజా చిట్ చాట్ లో రాజమౌళి వారసుడు, ప్రముఖ నిర్మాత ఎస్.ఎస్. కార్తికేయ పేర్కొన్నారు. ఒకప్పుడు మన తెలుగు సినిమాలు కేవలం మన ప్రాంతీయ పరిధుల వరకే పరిమితమై మార్కెటింగ్ చేసుకునేవాళ్లమని ఆయన



గుర్తుచేశారు. ఆ రోజుల్లో ఫేస్‌బుక్, ఇన్‌స్టాగ్రామ్, ట్విట్టర్ వంటి సోషల్ మీడియా వేదికలు అప్పుడప్పుడే ప్రారంభ దశలో ఉండేవని తెలిపారు. అయితే సోషల్ మీడియా -యూట్యూబ్ పూర్తి స్థాయి సామర్థ్యాన్ని మార్కెటింగ్‌లో ఎలా వాడుకోవచ్చో భారతదేశంలో మొదటిసారిగా నిరూపించి... ఒక కొత్త దారిని చూపించిన ఘనత -బాహుబలి- చిత్రానికే దక్కుతుందని కార్తికేయ స్పష్టం చేశారు. ఆ చిత్రం సృష్టించిన ట్రెండ్ వల్లే నేడు సోషల్ మీడియా అనేది ప్రతి సినిమా ప్రమోషన్ ప్లే-బుక్‌లో ఒక అనివార్యమైన భాగమైపోయిందని విశ్లేషించారు. ప్రతి సినిమాకూ ఒకే ఫార్ములా కాకుండా... అప్పటికి ఉన్న పరిస్థితులు, ఆ కథ ప్రాధాన్యతను బట్టి ప్రేక్షకులతో ఎలా కనెక్ట్ అవ్వాలనే దాన్ని బట్టే బెస్ట్ మార్కెటింగ్ వ్యూహాన్ని ఎంచుకోవాల్సి ఉంటుందని చెప్పారు. అంతేకాదు.. వారణాసి ప్రచార వ్యూహం గురించి రివీల్ చేస్తూ.. సినిమా రిలీజ్ కి నెలరోజుల ముందు వివిధ నగరాల్లో చేసే ప్రచారం వల్ల ఎలాంటి ప్రయోజనం ఉండదని కార్తికేయ చాలా ప్రాక్టికల్ గా వివరించారు. దానికంటే సినిమా ప్రారంభం నుంచి అసలు ఈ సినిమా కథ, నేటివిటీ ప్రజలకు ఎలా కనెక్టయి ఉందో వివరిస్తూ మొదటి నుంచి ప్రచారం చేయాలని సూచించాడు. బాహుబలి, ఆర్.ఆర్.ఆర్ విషయంలో తాను ఎంపిక చేసుకున్న ప్రమోషనల్ స్ట్రాటజీ ఇదేనని తెలిపారు. రాజమౌళి తదుపరి చిత్రం వారణాసికి ఆరంభం నుంచి ఇదే తరహా ప్రచారాన్ని ఎంపిక చేసుకున్నామని కార్తికేయ వివరించారు. ఫహద్ ని అలా అభిమానిగా కలిసాక.. మరోవైపు.. నటుడు ఫహద్ ఫాజిల్‌తో తాను నిర్మిస్తున్న సినిమా కథ ఎలా ఓకే అయిందనే ఆసక్తికరమైన విషయాన్ని కార్తికేయ తెలిపారు. వాస్తవానికి తానేమీ ఫహద్‌ను ఒక సినిమా కథ కోసం కలవలేదని.. ఆయన తమ ఫ్యామిలీ ఫ్రెండ్ కావడం వల్ల -పుష్ప- చిత్ర షూటింగ్ సమయంలో కేవలం ఒక సాధారణ అభిమానిలాగా వెళ్లి కలిశానని తెలిపారు. అలా పెరిగిన పరిచయం తర్వాత తాము బ్యాక్-గ్రౌండ్‌లో -ఆక్సిజన్-.. -డోంట్ ట్రబుల్ ది ట్రబుల్- అనే రెండు భిన్నమైన స్క్రిప్టులను డెవలప్ చేస్తున్నట్లు ఆయనతో చర్చించామని పేర్కొన్నారు. అందులో -ఆక్సిజన్- కథను ఫహద్ కోసమే రాసుకున్నా.. -డోంట్ ట్రబుల్ ది ట్రబుల్- కథ గురించి విన్న ఫహద్ ఫాజిల్ స్వయంగా ఆసక్తి చూపి పూర్తి కథ వింటానని అన్నారని కార్తికేయ వెల్లడించారు. చాలా మంది సినిమా ఇండస్ట్రీలో అనుకుంటున్నట్లుగా ఫహద్‌ను ఒప్పించడం తనకు పెద్ద కష్టమేమీ కాలేదని.. కథ విన్న మొదటి సిట్టింగ్ లోనే ఆయన ఎంతో ఎగ్జైట్ అయి సినిమాకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చారని చెప్పారు.

## ఎంతైనా ఊహించుకోండి.. 'మెగా 158' పై థమన్ ప్రామిస్!




ప్రస్తుతం మెగాస్టార్ చిరంజీవి హీరోగా తన కెరీర్ 158వ సినిమా చేస్తున్న సంగతి తెలిసిందే. దర్శకుడు కొల్లి బాబీ వాల్తేరు వీరయ్య తర్వాత అంతకు మించిన స్కేల్ తో ప్లాన్ చేస్తున్న ఈ సినిమాపై మరిన్ని అంచనాలు నెలకొన్నాయి. ఇలా ప్రస్తుతం శరవేగంగా షూటింగ్ పూర్తి చేసుకుంటున్న ఈ సినిమాకి థమన్ సంగీతం అందిస్తున్న సంగతి తెలిసిందే. ఈ సినిమా నుంచి ఈ ఆగష్టు 22న రానున్న ఫస్ట్ గ్లింప్స్ పై మరింత హైప్ ని ఎక్కిస్తున్నాడు. ఈసారి మెగాస్టార్ కి కొట్టే స్కోర్ మీరు ఎంతైనా ఊహించుకోండి అంతకు మించే ఉంటుంది అని తాను బ్లాక్ బస్టర్ ప్రామిస్ ని అందించాడు. దీనితో ఈ క్రేజీ ప్రాజెక్ట్ విషయంలో థమన్ వర్క్ పై మరిన్ని అంచనాలు పెరిగాయి. ఇక ఈ చిత్రంలో యంగ్ బ్యూటీ అనశ్వర రంజన్ మెగాస్టార్ కి కూతురుగా నటిస్తుండగా కన్నడ నిర్మాణ సంస్థ కే వి ఎన్ ప్రొడక్షన్స్ వారు భారీ బడ్జెట్ తో నిర్మాణం వహిస్తున్నారు.

## టాలీవుడ్‌కు కలిసొస్తున్న సాధారణ టికెట్ రేట్లు..!





అక్కినేని అఖిల్ నటించిన 'లెనిన్' చిత్రం ఎలాంటి టికెట్ రేట్ల పెంపు లేకుండానే సాధారణ ధరలతోనే బాక్సాఫీస్ వద్ద బ్లాక్‌బస్టర్ హిట్‌గా నిలిచింది. ప్రతి సినిమాకు రేట్లు పెంచడాన్ని వ్యతిరేకిస్తున్న ఎగ్జిబిటర్లకు 'లెనిన్' అనుసరించిన ఈ స్ట్రాటజీ విపరీతమైన సంతోషాన్ని కలిగిస్తోంది. ఇదే పంథాలో వచ్చిన 'మా ఇంటి బంగారం' చిత్రం కూడా టికెట్ ధరలు పెంచకుండానే ఏకంగా రూ.100 కోట్ల గ్రాస్ సాధించి, టాలీవుడ్‌లోనే అత్యధిక వసూళ్లు సాధించిన మొదటి ఫిమేల్ ఓరియెంటెడ్ మూవీగా 'అరుంధతి', 'మహానటి' రికార్డులను బ్రేక్ చేసింది. 'పెద్ది' సినిమా రూ. 300 కోట్లు సాధించినప్పటికీ, పది రోజుల పాటు రేట్లు పెంచడం వల్ల ప్రేక్షకులను దూరం చేసుకుంది. 'శంకరవరప్రసాద్' వంటి సినిమాలు కూడా ఈ సమస్య ఎదుర్కొన్నాయి. ప్రస్తుతం 4 వారాల ఓటీటీ విండో ఉన్న తరుణంలో, మధ్యతరగతి ప్రేక్షకులకు ప్రధాన వినోదమైన సినిమాను అందుబాటు ధరల్లో ఉంచడమే పరిశ్రమకు మేలు.

## చైతూ లైనప్.. ఆ క్రేజీ కాంబినేషన్ వార్తల్లో నిజమెంత?

రీసెంట్ గా అక్కినేని నాగచైతన్య తదుపరి సినిమాల లైనప్ గురించి కూడా ఇలాంటి టాక్ ఒకటి నెట్టింట బాగా వైరల్ అవుతోంది. అఫీషియల్ గా ఎలాంటి అనౌన్స్మెంట్ లేకపోయినా, కొన్ని క్రేజీ కాంబినేషన్ల మీద రకరకాల వార్తలు పుట్టుకొస్తూనే ఉంటాయి. రీసెంట్ గా అక్కినేని నాగచైతన్య తదుపరి సినిమాల లైనప్ గురించి కూడా ఇలాంటి టాక్ ఒకటి నెట్టింట బాగా వైరల్ అవుతోంది. ఏదో ఒక అకౌంట్ లో కాకుండా, పలు ఎంటర్టైన్మెంట్ పేజీలు, సోషల్ మీడియా అకౌంట్స్ లో ఈ లైనప్ గురించి వరుసగా పోస్టులు కనిపిస్తుండటంతో ఇది కాస్తా హాట్





టాపిక్ గా మారిపోయింది. ప్రస్తుతం వృషకర్మ ప్రాజెక్ట్ షూటింగ్ పనుల్లో ఉన్న చైతన్య నెక్స్ట్ ఒక సీరియస్ హారర్ థ్రిల్లర్ చేయబోతున్నాడని టాక్ వచ్చింది. మసూద సినిమాతో థియేటర్లలో జనాలను భయపెట్టిన డైరెక్టర్ సాయి కిరణ్ తో చైతూ ప్రాజెక్ట్ లాక్ అయిందని గట్టిగా ప్రచారం జరుగుతోంది. ఏషియన్ సునీల్ నిర్మాణంలో రాబోయే ఈ కథను చైతన్య ఇప్పటికే పూర్తిగా విన్నాడని, కేవలం ఫైనల్ డెసిషన్ తీసుకుని ఓకే చెప్పడమే బ్యాలెన్స్ ఉందంటూ చాలా వేదికలపై ఈ న్యూస్ స్ప్రెడ్ అయింది. ఆ హారర్ సినిమా మ్యాటర్ మాత్రమే కాదు, చైతూ మరో కొత్త డైరెక్టర్ కి కూడా గ్రీన్ సిగ్నల్ ఇచ్చాడని ఇంకో వార్త కూడా గట్టిగానే చక్కర్లు కొడుతోంది. డిఫరెంట్ కాన్సెప్ట్ తో వచ్చిన బెదురులంక దర్శకుడు క్లాక్స్ తో ఒక ప్రాజెక్ట్ ఫిక్స్ అయిందని, వృషకర్మ షూటింగ్ కంప్లీట్ అవ్వగానే ఈ ఏడాది చివర్లో అది స్టార్ట్ అవుతుందని చెప్పుకొస్తున్నారు. ఇలా ఒకేసారి ఇద్దరు డిఫరెంట్ డైరెక్టర్ల పేర్లు, అది కూడా కొత్త జోనర్స్ తో బయటకు వచ్చేసరికి న్యాచురల్ గానే ఫ్యాన్స్ లో ఈ ప్రాజెక్ట్స్ మీద ఆసక్తి పెరిగింది. అయితే ఇంటర్నెట్ లో ఇన్ని రకాలుగా వైరల్ అవుతున్న ఈ వార్తల్లో ఏమాత్రం నిజం లేదని నాగచైతన్య టీమ్ నుంచి క్లారిటీ వచ్చింది. మసూద డైరెక్టర్ సాయి కిరణ్ తో చైతన్య హారర్ మూవీ చేస్తున్నాడనే ప్రచారంలో నిజం లేదట. వాళ్ల మధ్య అలాంటి స్క్రిప్ట్ డిస్కషన్స్ కానీ మీటింగ్స్ కానీ ఏవీ జరగలేదని ఇన్ సైడ్ వర్గాలు క్లారిటీ ఇచ్చాయి. అలానే క్లాక్స్ తో సినిమా అనే మాటలో కూడా ఇంకా అఫిషియల్ క్లారిటీ రాలేదు. నాగచైతన్య వరుసగా అప్ కమింగ్ జనరేషన్ దర్శకులతో అయితే కథలు వింటున్నాడు. కానీ ఇంకా అఫిషియల్ క్లారిటీ అయితే ఇవ్వలేదు. కథల విషయంలో చైతన్య ఇప్పుడు పక్కా క్యాలిక్యులేటెడ్ గా అడుగులు వేస్తున్నాడు. ఒక సినిమా సెట్స్ పై ఉండగానే నాలుగైదు ప్రాజెక్టులు అనౌన్స్ చేసే ఆలోచనలో అతను అస్సలు లేడు. ముందుగా తన చేతిలో ఉన్న ప్రస్తుత ప్రాజెక్టును పర్ఫెక్ట్ గా ముగించడం మీదే అతని ఫోకస్ అంతా ఉంది. ఆ తర్వాతే తన ఇమేజ్ కి సూట్ అయ్యే కథలను ప్రశాంతంగా వింటూ ఫిల్టర్ చేస్తున్నాడు. అన్ని విధాలా స్క్రిప్ట్ నచ్చితేనే అఫీషియల్ గా ముందుకు వెళ్తున్నట్లు తెలుస్తోంది. ఇక చైతన్య తన నెక్స్ట్ ప్రాజెక్ట్ ఎవరితో చేస్తాడు, ఏ జోనర్ టచ్ చేస్తాడు అనేది పక్కాగా తెలియాలంటే అధికారిక ప్రకటన వచ్చే వరకు ఆగక తప్పదు.

Edited, Printed, Published and Owned by Bavanari Ravi kumar. Printed at M/s Manikanta Enterprises, H.No.4-207/12, Balaji Enclave, Jillelguda Village, Saroornagar Mandal, Dist.Rangareddi, Telangana State. Published at H.No.4-207/12, Balaji Enclave, Jillelguda Village, Saroornagar Mandal, Dist.Rangareddi, Telangana State. Editor: Bavanari Ravi Kumar. RNI No.TELTEL/2014/55197